RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV




ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,203 | పేజీలు -12 | మంగళవారం - 18 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని,

# ఇక పరుగెత్తించడమే మిగిలింది

### సెప్టెంబర్ నెలలో శాసనసభ సమావేశాలను నిర్వహిస్తాం

రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను

కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు

- విడతల వారిగా ప్రభుత్వంలోని ఖాళీలన్నీ భర్తీ చేస్తాం
- ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోంది
- రూ. 424 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రైతులు, ఆడిబిడ్డలు, నిరుద్యోగ యువకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోంది



హైదరాబాద్: రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. మిగతా 2 లో

## 'దిమాగీ నక్సల్ పార్టీ'.. ఒక్క రోజులోనే 1.6 లక్షల ఫాలోవర్లు!



- 'దిమాగీ నక్సల్ పార్టీ' పేరుతో కొత్త ఇన్‌స్టాగ్రామ్ ఖాతా
- 24 గంటల్లోనే 1.6 లక్షలకు పైగా ఫాలోవర్లు
- ఖాతాలో ప్రస్తుతం 62 పోస్టులు
- ఖాతాను ఎవరు నిర్వహిస్తున్నారో లేని స్పష్టత
- ఈ నెలలోనే ప్రారంభమైన అకౌంట్

2లో



2లో

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..

- ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక
- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన



2లో

### 148 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి..

## ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

- ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్
- విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిందని మండిపాటు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. సభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... డీఎస్సీ నిర్వహణ, విద్యావ్యవస్థలో చేపట్టిన



2లో

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

### సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు

## రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న.. లక్నో హైకోర్టు ఉత్తర్వులపై స్టే!



2లో

రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

కేసులోని ఆరోపణలు అంత తీవ్రమైనవైతే సీబీఐ, ఈడీ ఇన్నాళ్లు ఎందుకు ఊరుకున్నాయన్న సుప్రీంకోర్టు



2లో

## భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి.. కాషాయ దళం కొత్త టీమ్ ఇదే!

- భాజపా నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటన
- 13 మంది జాతీయ ఉపాధ్యక్షులతో పాటు వివిధ కీలక పదవులకు ఎంపిక చేసిన వారి జాబితాలను విడుదల
- మాజీ సీఎం వసుంధర రాజే సింధియా(రాజస్థాన్)తో పాటు తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్)
- రామ్ మాధవ్ (ఢిల్లీ), బైజయంత్ జయ్ పాండా (ఒడిశా), రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు అలర్ట్

- అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడే అవకాశం
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక



2లో

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

# దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

### వైసీపీకి చంద్రబాబు సవాల్

- ★ మెగా డీఎస్సీ నియామకాల్లో అంతా పారదర్శకమేనన్న సీఎం చంద్రబాబు
- ★ అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం
- ★ డీఎస్సీపై వైసీపీది హిట్ అండ్ రన్ తరహా దుష్ప్రచారం అంటూ ఫైర్
- ★ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రతిపక్షానికి సవాల్
- ★ 148 రోజుల్లో 15,941 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- ★ అసెంబ్లీకి రాకుండా బయట పట్టీలు ఆడుకుంటున్నారని విమర్శ



అమరావతి: మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, మిగతా 2 లో

## టీచర్లకు న్యాయపరంగా

# అండగా ఉంటాం

- ★ ఇది కక్ష సాధింపు చర్యేనని సోషల్ మీడియాలో విమర్శలు
- ★ టెట్ నుంచి మినహాయింపు కోరిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారన్న జగన్
- ★ చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
- ★ సస్పెన్షన్లు ఎత్తివేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్

అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసిన



ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులపై మిగతా 2 లో



2లో

## నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

### బొత్స సత్యనారాయణ

డీఎస్సీ అంశంపై శాసనమండలిలో వైసీపీ రచ్చ

నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలన్న బొత్స సత్యనారాయణ

నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపాటు

# కేబీఆర్ పార్కు చుట్టూ కొత్త మార్పులు..

### 7 అండర్‌పాస్‌లు.. 7 ఫ్లైఓవర్లు కేబీఆర్ పార్కు చుట్టూ కొనసాగనున్న నిర్మాణాలు

ఆయా మార్గాల్లో వన్-- వే విధానం

నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్ వెల్లడి

హైదరాబాద్: కేబీఆర్ పార్కు చుట్టూ 'హెచ్--సిటీ' ప్రాజెక్టులో భాగంగా రూ.1,090 కోట్లతో చేపట్టనున్న పనులు రెండు ప్యాకేజీల్లో




జరుగుతాయని నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఆరు జంక్షన్లలో ఏడు చోట్ల అండర్‌పాస్‌లు, మిగతా 2 లో

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు.. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి: వైసీపీకి చంద్రబాబు సవాల్

అమరావతి: మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్ జీ వృద్ధులతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇవాళ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

విద్యాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది

విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే వారే అత్యుత్తమ మానవ వనరులుగా తయారవుతారని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, మండలానికి ఓ జూనియర్ కాలేజీ, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. 2019-24 మధ్య ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పాలకులు, విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరిగితే, వాటిలో 11 డీఎస్సీలను టీడీపీ, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే నిర్వహించి, అవినీతికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టామని వివరించారు.

148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు

గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలను కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేశామని వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ల నుంచి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియ వరకు అన్నీ కట్టుదిట్టంగా చేపట్టామన్నారు. 13 సబ్జెక్టులకు 42 వేల ప్రశ్నలను ఎంపిక చేసి, 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశామని తెలిపారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేశామని, నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయని, ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఫిర్యాదుల పరిష్కారానికి జోనల్, రాష్ట్రస్థాయి కమిటీలతో పాటు అప్పిలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

వైసీపీవి ఫేక్ ఆందోళనలు, కుట్రలు

డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. "గొడ్డలి పార్టీ నేతలు ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ఫేక్ ధర్నాలు చేయిస్తున్నారు. ప్రభుత్వంలో పనిచేసి రిటైరైన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. వైసీపీ ఆరోపణలను సహించలేకే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన టీచర్లే స్వయంగా రోడ్లపైకి వస్తున్నారని, మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో భారీగా ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. "పిల్లలకు పాఠాలు చెబుతాం.. మా ప్రతిభను కించపరిస్తే గుణపాఠం కూడా చెబుతాం" అని వారు నినదించిన విషయాన్ని చంద్రబాబు సభ దృష్టికి తెచ్చారు.

అసెంబ్లీకి రాకుండా పబ్జీలా?

తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని, కుట్రలు చేసే పార్టీలకు కాదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అడ్డంగా దొరికిపోతామనే భయంతో వారు సభకు రావడం లేదు. సిగ్గులేని ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా సభకు రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. నా జీవితంలో ఇలాంటి పార్టీని చూడలేదు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉందని, రాష్ట్రంలో ఎలాంటి కుట్రలు పనిచేయవని, ఉపాధ్యాయ నియామకాలు అత్యంత జవాబుదారీతనంతో జరిగాయని సీఎం పునరుద్ఘాటించారు.

## రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న.. లక్నో హైకోర్టు ఉత్తర్వులపై స్టే!

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు విచారణలో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు (సీబీఐ, ఈడీ), కేంద్ర ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ, ఈడీ విచారణకు ఆదేశిస్తూ లక్నో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ... ఈ కేసులోని ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, ఇది ఆదాయానికి మించిన ఆస్తుల కిందకు వస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... "ఆరోపణలు అంత తీవ్రమైనవే అయితే మీ దర్యాప్తు సంస్థలు ఇన్నాళ్లూ ఎందుకు ఊరుకున్నాయి? దర్యాప్తు లేదా విచారణ ప్రారంభించడానికి కోర్టుల నుంచి ఒత్తిడి లేదా ఆదేశాలు వచ్చే వరకు ఎందుకు వేచి చూశాయి? చట్టప్రకారం మీకున్న స్వయంప్రతిపత్తి అధికారాలతో సొంతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని ప్రశ్నించింది.

## టీచర్లకు న్యాయపరంగా అండగా ఉంటాం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ నేడు సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. "మొదటి రోజు వైఎస్సార్ కడప జిల్లా టీచర్ల సంఘం వారిని, రెండో రోజు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల టీచర్లను సస్పెండ్ చేశారు. ఆ ఐదుగురు ఉపాధ్యాయులను ఎందుకు సస్పెండ్ చేశారు? వారు చేసిన నేరం ఏమిటి?" అని జగన్ సూటిగా ప్రశ్నించారు. సర్వీసులో చేరినప్పుడు లేని టెట్ నిబంధనను ఇప్పుడు అమలు చేయడంతో లక్ష మందికి పైగా సీనియర్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిబంధన నుంచి మినహాయింపు కోరుతూ తమకు అండగా నిలిచిన ఎంపీల సహకారంతో కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడం నేరమా? అని జగన్ నిలదీశారు. తక్షణమే ఉపాధ్యాయుల సస్పెన్షన్లను రద్దు చేసి, వారికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ అన్యాయమైన సస్పెన్షన్లపై న్యాయపోరాటంలో టీచర్లకు వైసీపీ పూర్తి అండగా ఉంటుందని పేర్కొన్నారు. "మీ రెడ్ బుక్ అరాచక పాలన ఇప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులను కూడా వదలడం లేదు. చంద్రబాబు గారూ.. నిజానికి మీరే కేంద్ర ప్రభుత్వాన్ని ఈ టెట్ నిబంధనను తొలగించాలని కోరాలి కదా? ఎన్డీఏలో భాగస్వామిగా ఉండి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు?" అని జగన్ విమర్శించారు. "మీరు చేయాల్సిన పని చేయలేదు. సీనియర్ టీచర్ల సమస్యలను గాలికొదిలేశారు. మా పార్టీ ఎంపీల మద్దతుతో వారు తమ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే, దానికి రాజకీయ రంగు పులిమి సస్పెండ్ చేశారు. మీరు చేయలేని పనిని వారు చేయడానికి ప్రయత్నించడమే వారి తప్పా? ఒక సమస్యను పరిష్కరించాల్సింది పోయి, దానికి రాజకీయ దురుద్దేశాలు ఆపాదించడం దారుణం. ఇంతగా ఎలా దిగజారిపోయారు?" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ చంద్రబాబు గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి మూడో ఏడాది నడుస్తున్నా మధ్యంతర భృతి (ఐఆర్), పీఆర్సీ హామీలు నెరవేర్చలేదని, ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. "చంద్రబాబు గారూ.. అధికార అహంకారంతో మీరు వ్యవహరిస్తున్న తీరును, మీ నియంతృత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. చివరకు మీ నీడను చూసి కూడా మీరు సహించలేని స్థాయికి చేరుకున్నారు" అని జగన్ విమర్శించారు.

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు.. ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

హైదరాబాద్: 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## 148 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి.. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. సభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... డీఎస్సీ నిర్వహణ, విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణలపై కీలక వివరాలు వెల్లడించారు. డీఎస్సీ పరీక్ష ప్రక్రియను ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఏకంగా 148 రోజుల్లోనే నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని సభకు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఏటా క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని లోకేశ్ వివరించారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలను అత్యంత పారదర్శకంగా తెలిపారు. ఉపాధ్యాయులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించేందుకు సింగపూర్, ఫిన్‌లాండ్ వంటి దేశాలకు పంపిస్తుంటే, గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద నిలబెట్టి కించపరిచిందని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వంలో వ్యవస్థను ప్రశ్నించే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై న్యాయస్థానాల్లో 336 కేసులు దాఖలైన విషయాన్ని మంత్రి గుర్తుచేస్తూ, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా దేశ చరిత్రలోనే తొలిసారిగా డీఎస్సీలో వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేశామని వెల్లడించారు. ఇక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కి సంబంధించి 3.68 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, అందులో 1.87 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారనే గణాంకాలను అసెంబ్లీ వేదికగా లోకేశ్ సమర్పించారు.

## 'దిమాగీ నక్సల్ పార్టీ'.. ఒక్క రోజులోనే 1.6 లక్షల ఫాలోవర్లు!

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించిన 'దిమాగీ నక్సల్' పదం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇదే పేరుతో ఓ కొత్త ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెలుగులోకి వచ్చింది. ఖాతా ప్రారంభించిన 24 గంటల్లోనే 1.6 లక్షలకు పైగా ఫాలోవర్లు చేరడం ఆసక్తికరంగా మారింది. 'దిమాగీ నక్సల్ పార్టీ' పేరుతో ఉన్న ఈ ఖాతాలో 62 పోస్టులు ఉన్నాయి. దాదాపు 35 ఖాతాలను ఫాలో అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లోని వివరాల ప్రకారం ఈ నెలలోనే ఖాతా తెరిచారు. ఇప్పటివరకు ఒకసారి యూజర్ నేమ్‌ను మార్చినట్లు సమాచారం ఉంది. అయితే ఈ ఖాతాను ఎవరు నిర్వహిస్తున్నారనే వివరాలు మాత్రం వెల్లడికాలేదు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ 'దిమాగీ నక్సల్' అనే పదాన్ని ఉపయోగించారు. మావోయిస్టులపై పోరులో సాధించిన విజయాలను ప్రస్తావించిన ఆయన.. అడవుల్లో సాయుధ నక్సలిజాన్ని అణిచివేయగలిగామని చెప్పారు. అయితే సాయుధ నక్సల్స్ తగ్గిపోయినా.. 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారని వ్యాఖ్యానించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత అదే పేరుతో ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెలుగులోకి రావడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తి రేపుతోంది. అయితే ఖాతా వెనుక ఎవరున్నారు? దాని ఉద్దేశం ఏంటి? అనే విషయాలు మాత్రం స్పష్టంగా తెలియలేదు.

## భారత్‌లో పుట్టిన ఫేక్ న్యూస్‌ను నమ్మి.. ఇజ్రాయెల్ ప్రధాని సంచలన ప్రకటన!

ఢిల్లీ: ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన కీలక వ్యాఖ్యకు ఆధారమైన సమాచారం నకిలీదని తేలింది. సోషల్ మీడియాలో ఓ గుర్తుతెలియని ఖాతా పెట్టిన తప్పుడు పోస్టు గంటల వ్యవధిలోనే ఇజ్రాయెల్, అమెరికాకు చేరింది. చివరకు అదే సమాచారాన్ని నెతన్యాహు తన ప్రసంగంలో ప్రస్తావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని ఐక్యరాజ్యసమితి రాయబారి మైక్ వాల్జ్ కూడా ఆ పోస్టును షేర్ చేశారు. ఆగస్టు 5న భారత్‌కు చెందిన ఓ ఎక్స్ ఖాతా ఈ తప్పుడు ప్రచారానికి తెరతీసింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ బ్రిగేడియర్ జనరల్ అహ్మద్ వహీది అణ్వాయుధాల తయారీని ఎప్పటికీ ఆపబోమని చెప్పినట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు. దానికి ఆయన ఫొటోతో పాటు అణు విస్ఫోటనాన్ని పోలిన ఏఐ చిత్రం జత చేశారు. అయితే వహీది అలాంటి వ్యాఖ్యలు చేసినట్లు ఎలాంటి ఆధారం లేదు. ఇరాన్ అణ్వాయుధం తయారు చేసిందన్న దానికి కూడా ఆధారాలు లేవు. ఆ పోస్టు తొలుత భారత్‌లోనే మరో ఖాతాకు చేరింది. అక్కడి నుంచి హిందీలోకి అనువదించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్‌కు చెందిన 'మొసాద్ కామెంటరీ' పేరున్న ఖాతా దాన్ని మరింత ప్రచారం చేసింది. ఆ ఖాతాకు ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్‌తో సంబంధం ఉన్నట్లు ఎలాంటి నిర్ధారణ లేదు. కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ఛానల్ 14 ఆ వ్యాఖ్యలను ప్రసారం చేసింది. ఆ తర్వాత నెతన్యాహు కుమారుడు యైర్ నెతన్యాహు కూడా పోస్టును షేర్ చేశారు. కొన్ని గంటల్లోనే ఈ తప్పుడు సమాచారం ఇజ్రాయెల్ ప్రధాని ప్రసంగంలోకి చేరింది. జెరూసలెంలోని మౌంట్ హెర్జల్‌లో జరిగిన కార్యక్రమంలో నెతన్యాహు దాన్ని ఇరాన్ అణ్వాయుధాలపై సంకేతంగా ప్రస్తావించారు. అమెరికా రాయబారి వాల్జ్ కూడా ఇరాన్ తన అణు ఉద్దేశాలను అంగీకరించిందంటూ పోస్టు చేశారు. అయితే తర్వాత ఆ పోస్టును ఎలాంటి వివరణ లేకుండా తొలగించారు. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ఈ వైరల్ ప్రచారాన్ని ఖండించారు. ఇరాన్‌పై సాగుతున్న తప్పుడు ప్రచారంలో ఇదొక ఉదాహరణ అని చెప్పారు. ఈ ఘటన ఒక్క తప్పుడు పోస్టు ఎంత వేగంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించగలదో చూపించింది. నిజానిజాలు నిర్ధారించకముందే అది రాజకీయ చర్చలోకి వెళ్లడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు అలర్ట్

ఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. వాయవ్య బంగాళాఖాతంలో, ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో కేంద్రీకృతమైన ఈ వ్యవస్థ సోమవారం నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలో రానున్న నాలుగైదు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఉత్తరాంధ్ర తీర ప్రాంతానికి హెచ్చరికలు జారీ చేసింది. తీవ్ర అల్పపీడనం కారణంగా ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. అందువల్ల మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే వెళ్లినవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని అధికారులు సూచించారు. ఈ అల్పపీడన ప్రభావంతో సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పోలవరం, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ వాతావరణ వ్యవస్థ ప్రభావంతో దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో అతిభారీ వర్షాలు, మధ్య భారతం మీదుగా పయనించి జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఆగస్టు 18 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. అయితే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటం గమనార్హం.

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది: హరీశ్ రావు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి.. కాషాయ దళం కొత్త టీమ్ ఇదే!

అమరావతి: భాజపా నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. 13 మంది జాతీయ ఉపాధ్యక్షులతో పాటు వివిధ కీలక పదవులకు ఎంపిక చేసిన వారి జాబితాలను విడుదల చేసింది. భాజపా జాతీయ ఉపాధ్యక్షుల జాబితాలో కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి (ఆంధ్రప్రదేశ్), మాజీ సీఎం వసుంధర రాజే సింధియా(రాజస్థాన్)తో పాటు తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్), రామ్ మాధవ్ (ఢిల్లీ), బైజయంత్ జయ్ పాండా (ఒడిశా), రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషీ (గుజరాత్), డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ (మహారాష్ట్ర), సర్దార్ మన్‌ప్రీత్ సింగ్‌బాదల్ (పంజాబ్), లాల్ సింగ్ ఆర్య (మధ్యప్రదేశ్), ప్రొఫెసర్ ఎం.నాగరాజ (కర్ణాటక), ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్ (ఉత్తర్‌ప్రదేశ్), డాక్టర్ మధుచంద్ర కర్ (పశ్చిమబెంగాల్) చోటు దక్కించుకున్నారు. వీరంతా భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సారథ్యంలో పనిచేయనున్నారు. అలాగే, కేంద్ర మాజీమంత్రి స్మృతి ఇరానీ జాతీయ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరిగా నియమితులై పార్టీలోని కీలకమైన సంస్థాగత బాధ్యతల్లోకి తిరిగి వచ్చారు.

భాజపా కొత్త టీమ్ ఇదే..

పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత): బీఎల్ సంతోష్ (ఢిల్లీ), జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శులు: శివ్‌ప్రకాశ్ (ముంబయి), సౌదన్ సింగ్ (చండీగఢ్),, జాతీయ ప్రధాన కార్యదర్శులు: వినోద్ తావ్డే (మహారాష్ట్ర), సునీల్ బన్సాల్ (ఢిల్లీ), బిప్లబ్ కుమార్ దేబ్ (త్రిపుర), స్మృతి ఇరానీ (ఉత్తర్‌ప్రదేశ్), డా.సతీష్ పూనియా (రాజస్థాన్), గజేంద్ర పటేల్ (మధ్యప్రదేశ్), హరీష్ ద్వివేది (ఉత్తర్‌ప్రదేశ్), సంజయ్ భాటియా (హరియాణా),

జాతీయ కార్యదర్శులు: కవిత పటిదార్ (మధ్యప్రదేశ్), సురేంద్రన్ (కేరళం), డా.భోలా సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్), డా ప్రదీప్ వర్మ (ఝార్ఖండ్), జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్ (గుజరాత్), డా సందీప్ పాఠక్ (ఢిల్లీ), ఫాంగ్నాన్ కొన్యాక్ (నాగాలాండ్), సంగీత యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్), అనిల్ ఆంటోనీ (కేరళం), డా ఎం.వెంకటేశన్ (తమిళనాడు), మనోజ్ తిగ్గ (పశ్చిమబెంగాల్), సిద్ధార్థ్ శంభు (బిహార్), డా.స్వదేశ్ సింగ్ (ఢిల్లీ), మృగంకా దేవ్ బర్మన్ (అస్సాం), రోహన్ గుప్తా (గుజరాత్), జయప్రకాశ్ (ఢిల్లీ)

జాతీయ కోశాధికారి: పీయూష్ గోయల్ (మహారాష్ట్ర), జాతీయ సంయుక్త కోశాధికారి: రాజేశ్ మంగల్ (రాజస్థాన్), సెంట్రల్ ఆఫీస్ ఇన్‌ఛార్జి: తరుణ్ చుగ్ (పంజాబ్), సెంట్రల్ ఆఫీస్ కార్యదర్శి : మహేంద్ర పాండే (ఉత్తరాఖండ్), నార్త్ ఈస్ట్ కోఆర్డినేటర్- డా సంబిత్ పాత్రా (ఒడిశా), నార్త్ ఈస్ట్ జాయింట్ కోఆర్డినేటర్ - రాజీవ్ బబ్బర్ (ఢిల్లీ), ఆల్ సెల్స్ కోఆర్డినేటర్: విష్ణుదత్ శర్మ (మధ్యప్రదేశ్), ఆల్ సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్స్: రితురాజ్ సిన్హా (బిహార్), విష్ణువర్ధన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్)

మోర్చా ప్రెసిడెంట్స్:

యువమోర్చా: డా.హేమాంగ్ జోషి (గుజరాత్), మహిళా మోర్చా : రూప్ కుమారి చౌధరి (ఛత్తీస్‌గఢ్), ఓబీసీ మోర్చా : అమర్‌పాల్ మౌర్య (ఉత్తర్‌ప్రదేశ్), కిసాన్ మోర్చా - బన్సిలాల్ గుర్జర్ (మధ్యప్రదేశ్), ఎస్సీ మోర్చా : శివేష్ కుమార్ రామ్ (బిహార్), ఎస్టీ మోర్చా : డా మన్నాలాల్ రావత్ (రాజస్థాన్), మైనార్టీ మోర్చా - కున్వర్ బాసిత్ అలీ (ఉత్తర్‌ప్రదేశ్), మీడియా కన్వీనర్: అనిల్ బలూని (ఉత్తరాఖండ్), మీడియా కో-కన్వీనర్లు: ఆశీష్ ఉషా అగర్వాల్ (మధ్యప్రదేశ్), ప్రదీప్ భండారి (ఢిల్లీ), సిద్ధార్థ్ యాదవ్ (ఢిల్లీ), సోషల్ మీడియా కన్వీనర్: దీపక్ మస్కే (ఛత్తీస్‌గఢ్), సోషల్ మీడియా కో-కన్వీనర్లు: ప్రీతి గాంధీ (మహారాష్ట్ర), శివానంద్ ద్వివేది (ఢిల్లీ), అలోక్ భట్ (ఉత్తరాఖండ్), అరుణ్ యాదవ్ (హరియాణా), మరోవైపు, త్వరలోనే కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠవాలే వెల్లడించారు. భాజపా, మిత్రపక్షమైన ఎన్సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగత మార్పులు చేసిన నేపథ్యంలో కొత్తవారికి చోటు దక్కే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. తాజాగా ప్రకటించిన జాతీయ కార్యవర్గం, ఇతర ముఖ్య పదవుల్లో తెలంగాణ నుంచి ఎవరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

## బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలింది

మొదటి పేజి తరువాయి

ప్రజా ప్రభుత్వం రైతు, మహిళ, యువతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోందని చెప్పారు. విడతల వారిగా ప్రభుత్వంలోని ఖాళీలన్నీ భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువకుల కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి దాదాపు రూ. 424 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తోందని, ఇటీవలి కాలంలో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా వయో పరిమితిని కూడా సడలించామని వివరించారు. విడతల వారిగా నియామకాలు చేపడుతామని, రాబోయే కాలంలో ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులు, ఆడబిడ్డలు, నిరుద్యోగ యువకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని, ఇలాంటి సమయంలో యువకులు సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. వరంగల్ జిల్లాకు చైతన్యం, ఉద్యమ చరిత్ర, పోరాట స్ఫూర్తి ఉందని, స్వాతంత్ర్యానంతరం కూడా ఈ జిల్లా నుంచి ప్రజా జీవితంలో సర్వం ఒడ్డిన మహనీయులు ఉన్నాయని గుర్తుచేశారు. సెప్టెంబర్ నెలలో శాసనసభ సమావేశాలను నిర్వహిస్తామని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు సభకు హాజరై అభివృద్ధి, సంక్షేమంపై చర్చించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అప్పుల భారం మోస్తూనే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, దనసరి అనసూయ సీతక్క గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, బలరాం నాయక్ గారు, కడియం కావ్య గారు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం: బొత్స సత్యనారాయణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు మెగా డీఎస్సీ వివాదంతో తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష వైసీపీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. దీనిపై సభలో సమగ్ర చర్చ జరగాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, స్పోర్ట్స్ కోటా కేటాయింపుల్లో అవకతవకల్లో నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరియైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించడంతో సభలో ఒక్కసారిగా కలకలం రేగింది. కూటమి ప్రభుత్వం 'మెగా డీఎస్సీ' పేరుతో నిరుద్యోగులను 'దగా డీఎస్సీ'గా మోసం చేసిందని విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. పరీక్షలు రాయని వారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని, ఉద్యోగాల బేరసారాలకు సంబంధించిన ఆడియో టేపులు బయటకు వచ్చినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మమేంటని బొత్స ప్రశ్నించారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం చర్చ నుంచి పారిపోతోందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాలపై అధికార పక్షం చేస్తున్న ఆరోపణలనూ ప్రస్తావించారు. నిజంగా గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని భావిస్తే, దానితో పాటు ప్రస్తుత డీఎస్సీ ప్రక్రియపై కూడా ఒకేసారి సీబీఐ విచారణ వేయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్న తరుణంలో, మెరిట్ జాబితా నిర్వహణలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు.

## కేబీఆర్ పార్కు చుట్టూ కొత్త మార్పులు.. 7 అండర్‌పాస్‌లు.. 7 ఫ్లైఓవర్లు

హైదరాబాద్: కేబీఆర్ పార్కు చుట్టూ 'హెచ్--సిటీ' ప్రాజెక్టులో భాగంగా రూ.1,090 కోట్లతో చేపట్టనున్న పనులు రెండు ప్యాకేజీల్లో జరుగుతాయని నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఆరు జంక్షన్లలో ఏడు చోట్ల అండర్‌పాస్‌లు, మరో ఏడు చోట్ల ఫ్లైఓవర్లు కానున్నాయని పేర్కొన్నారు. ఈ పనుల నేపథ్యంలో అమలు చేస్తున్న వన్-- వే మంగళవారం నుంచి అమలులోకి వస్తుందని ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ పనుల నేపథ్యంలో వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.

'హెచ్--సిటీ' పనులు ఇలా..

ప్యాకేజీ--1 (3 జంక్షన్లు): (జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్, ముగ్ధ) కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్--ముగ్ధ జంక్షన్ల వద్ద: జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి క్యాన్సర్ హాస్పిటల్ వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రన్స్ వద్ద 330 మీటర్ల పొడవుతో రెండు లైన్ల అండర్‌పాస్. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళుతూ కుడివైపు తిరిగే వాహనాల కోసం కేబీఆర్ పార్కు ఎంట్రన్స్ వద్ద 900 మీటర్ల పొడవుతో మూడు లైన్ల ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. కేబీఆర్ ఎంట్రన్స్ నుంచి పంజాగుట్ట వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం ముగ్ధ జంక్షన్ వద్ద 260 మీటర్ల పొడవుతో మూడు లైన్ల అండర్‌పాస్.

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ వద్ద: రోడ్ నం. 45 జంక్షన్ నుంచి కేబీఆర్ పార్కు ఎంట్రన్స్, యూసుఫ్‌గూడ వైపు వెళ్లే, అక్కడ కుడివైపు తిరిగే ట్రాఫిక్ కోసం 740 మీటర్ల 'వై ఆకారపు' (4/3/2 లేన్ల) అండర్‌పాస్. కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ నుంచి రోడ్ నం. 36 వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 745 మీటర్ల పొడవుతో నాలుగు లైన్ల లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. యూసుఫ్‌గూడ వైపు నుంచి రోడ్ నం.45 వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 770 మీటర్ల పొడవుతో రెండు లైన్ల సెకండ్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

ప్యాకేజీ--2 (4 జంక్షన్లు)

(రోడ్ నం.45, ఫిలింనగర్, అగ్రసేన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్)

రోడ్ నం.45: ఫిలింనగర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 290 మీటర్ల పొడవుతో రెండు లైన్ల అండర్‌పాస్. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి రోడ్ నం. 45 వైపు కుడివైపు వెళ్లే వాహనాల కోసం 500 మీటర్ల పొడవుతో రెండు లైన్ల ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

ఫిలింనగర్: అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నం.45 వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 430 మీటర్ల పొడవుతో అండర్‌పాస్. ఫిలింనగర్ వైపు నుంచి వస్తూ అగ్రసేన్ చౌరస్తా వద్ద కుడివైపునకు తిరిగే ట్రాఫిక్ కోసం 600 మీటర్ల పొడవుతో రెండు లైన్ల ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

అగ్రసేన్ జంక్షన్: బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ఫిలింనగర్ వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 410 మీటర్ల పొడవుతో రెండులైన్ల అండర్‌పాస్. ఫిలింనగర్ నుంచి రోడ్ నం.12 వైపు కుడివైపు తిరిగే వాటి కోసం 590 మీటర్ల రెండు లైన్ల ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్: బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్: కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ నుంచి వస్తూ అగ్రసేన్ చౌరస్తా వైపు వెళ్లే ట్రాఫిక్ కోసం 330 మీటర్ల పొడవుతో రెండు లైన్ల అండర్‌పాస్. అగ్రసేన్ చౌరస్తా నుంచి రోడ్ నం.10 వైపు వెళ్లే ట్రాఫిక్ కోసం 540 మీటర్ల పొడవుతో ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

ప్రయాణ ఇబ్బందులకు చెక్..

హెచ్--సిటీ ప్రాజెక్టు పూర్తయితే కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్, రోడ్ నం. 45, ఫిలింనగర్, అగ్రసేన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల వద్ద 100 శాతం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద 80 శాతం మేర ప్రయాణ ఇబ్బందులు తొలగుతాయి.

## డిగ్రీ పూర్తి కాగానే క్రికెటర్ శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

అమరావతి: భారత మహిళా క్రికెట్ జట్టులో అద్భుతమైన బౌలర్‌గా రాణిస్తున్న తెలుగు తేజం శ్రీ చరణికి త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఆమె డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో మెగా డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాపై జరిగిన చర్చలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమని, వారికి టెస్టులు పెట్టాల్సిన అవసరం లేదని, వారి ప్రతిభే కొలమానమని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నది మా ప్రభుత్వ నిర్ణయం. యువత క్రీడలను ఒక ప్రొఫెషన్‌గా తీసుకోవాలి, రిటైర్ అయ్యాక వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ప్రధాని చెబుతున్నారు. కేంద్రం తీసుకొచ్చిన అద్భుతమైన క్రీడా పాలసీని స్వీకరించి, రాష్ట్రంలో మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నాం" అని వివరించారు. గతంలో తమ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా నిలిచిన తీరును లోకేశ్ గుర్తుచేశారు. "బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది మా ప్రజా ప్రభుత్వమే. త్వరలోనే ఆమె కన్ఫర్డ్ ఐఏఎస్ అధికారి కాబోతున్నారు. ఆమెకు భూమి కూడా కేటాయించాం. అదే విధంగా, ఉత్తరాంధ్ర బిడ్డ, ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఒలింపిక్ ఆశాకిరణం జ్యోతి యర్రాజి విషయంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేశారు. ఇప్పుడు శ్రీ చరణికి కూడా అదే విధంగా భరోసా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు.

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఈ నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు. "కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రంలో గతంలో ఉన్న 29 క్రీడాంశాలను 65కి పెంచాం. వాటిలో కూడా ప్రయారిటీ-1, ప్రయారిటీ-2గా విభజించి, మొదట ప్రయారిటీ-1 అభ్యర్థులనే భర్తీ చేశాం. స్పోర్ట్స్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను 'శాప్' (ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ) ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు వివిధ దశల్లో కఠినంగా నిర్వహించాం. మొత్తం ప్రక్రియ పూర్తయి, అభ్యర్థులు శిక్షణ కూడా తీసుకుని ఏడాది గడిచాక ఇప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం" అని లోకేశ్ అన్నారు. "ఏదో కూన రవికుమార్, ఎంపీ భరత్ వంటి వారు లేదా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో ఉన్న నాయకులు సర్టిఫికెట్లు ఇచ్చేశారని, వాటిని ఆమోదించారని నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వాటికి ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. శాప్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కోటా భర్తీని ఎంతో పకడ్బందీగా పూర్తి చేశాం" అని ఆయన సభకు వివరించారు. క్రీడాకారుల భవిష్యత్తుపై ఉన్న అపోహలను తొలగించి, వారికి అన్ని విధాలా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

జనరల్ న్యూస్

మంగళవారం - 18- ఆగష్టు - 2026

## డ్రైనేజీలు కట్టకుండా కాంట్రాక్టర్ పరార్!

ప్రజావాణిలో గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ ఫిర్యాదు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : ఆగష్టు 17 (లోకల్ గైడ్ ) : మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నూతనంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి పాల్గొని గాదెపాడు, కోమట్లగూడెం గ్రామపంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యపై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.గాదెపాడు, కోమట్లగూడెం గ్రామపంచాయతీల పరిధిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ, రహదారికి ఇరువైపులా నిర్మించాల్సిన సైడ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయకుండానే సంబంధిత కాంట్రాక్టర్ పనులను నిలిపివేసి వెళ్లిపోయారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయినా డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలంలో నీరు రోడ్డుపై నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వల్ల వర్షపు నీరు రహదారిపై ప్రవహించి బీటీ రోడ్డు దెబ్బతినే అవకాశం ఉందని, అదే సమయంలో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యం, రహదారి మన్నికను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైనేజీ పనులను సంబంధిత కాంట్రాక్టర్‌తో వెంటనే పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి ఎంపీడీవోను కోరారు. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడానికి ముందుకు రాకపోతే, నిబంధనల ప్రకారం ఆ పనులను వేరే వారికి బదిలీ చేసి అయినా సైడ్ డ్రైనేజీలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యను పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని వారు కోరారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మూడు నెలలుగా జీతాల్లేవు.. ఉపాధి హామీ సిబ్బంది గగ్గోలు!

90 రోజులుగా వేతనాల కోసం ఎదురుచూపులు.. పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి: భూక్య శివ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగష్టు 16 (లోకల్ గైడ్ ) : ఉపాధి హామీ పథకం కింద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు, మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కారేపల్లి--కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేసి, ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కారేపల్లి--కామేపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంట్స్ ఆపరేటర్లు, అటెండర్లు, అదనపు కార్యక్రమ అధికారులు, ఉపాధి హామీ కోఆర్డినేటర్లు, డ్రైవర్లు తదితర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, కార్మికులకు ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నెలల తరబడి జీతాలు అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల మంది ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అలాగే జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా గత 90 రోజులుగా జీతాలు అందలేదని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, పిల్లల చదువులు, వైద్యం, కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో నెలల తరబడి జీతాలు రాకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని శివ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల చెల్లింపులో సాంకేతిక కారణాలను చూపకుండా పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను ఒకేసారి విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బకాయి వేతనాలు చెల్లించకపోతే జిల్లా, మండల, రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీఓడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు భాగ్య, అరుణోదయ కళాకారులు దంతాల నారాయణ, పార్టీ జిల్లా నాయకులు కోటక్క, ఈసం శ్రీను, రాధక్క, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా - పాలిటెక్నిక్ విద్యను సివిల్ యూనివర్సిటీల్లో విలీనం చేయడం సరికాదు

ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ వడ్ల శ్రీకాంత్

పేదలకు విద్య దూరం ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు

హాస్టల్స్, ల్యాబ్స్, భవనాలు, నిధులు ఇచ్చి, అభివృద్ధి చేయాలి

పాలిటెక్నిక్ అధ్యాపకులు, సిబ్బంది సర్వీస్ నిబంధనలకు రక్షణ కల్పించాలి.






( లోకల్ గైడ్ షాద్ నగర్ )డిప్లొమా, పాలిటెక్నిక్ విద్యను సివిల్ యూనివర్సిటీల్లో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పునరాలోచించాలని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం అమలైతే పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన విద్యా విధానం, సాంకేతిక శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన కోర్సులు ఉన్నాయని తెలిపారు. డిప్లొమా విద్యను ప్రత్యేక వ్యవస్థగా కొనసాగించడం వల్ల విద్యార్థులకు బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా అవకాశాలకు వెళ్లే మార్గాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ముఖ్యంగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను ఇతర వ్యవస్థల్లో విలీనం చేయడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులపై అదనపు భారం పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను కాపాడుతూ సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, రాంచరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, బబ్లు, రాజేష్, రాకేష్, భాను వంశీ, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజా సమస్యలకు పరిష్కార బాట

సింగరేణి ఎంపీడీవో బి. పద్మ --- 9 రకాల సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని సింగరేణి ఎంపీడీవో బి. పద్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తొలిసారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైందని ఆమె తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 9 రకాల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అధికారులకు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వివరించి, పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. సింగరేణి గ్రామానికి చెందిన ప్రజలు సుబ్బయ్య కుంట శిఖం భూమిని సర్వే చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అలాగే గాదెపాడు గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రజలు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని ఎంపీడీవో బి. పద్మ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి మండలంలోని 17 శాఖలకు చెందిన అధికారులు హాజరవుతారని ఎంపీడీవో తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు అధికారులు మరింత చేరువయ్యే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి. పద్మ కోరారు.

## పేట జిల్లా వ్యాప్తంగా ఘనం గా నాగపంచమి



నారాయణపేట ఆగస్టు 17;నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శ్రావణమాసంలో పవిత్రంగా జరుపుకునే నాగ పంచమి పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా నాగపంచమి మహిళలు భక్తి శ్రద్ధ లతో జరుపుకున్నారు.నివాస దీక్షతో తెల్లవారు జామునే ఇంటిని శుభ్రం చేసి కళ్ళాపి చల్లి నాగుపాముల ముగ్గు లు వేశారు.పిండి వంటకా లు చేసుకుని పిల్లా పాపలు నూతన దుస్తులు ధరించి నాగులకు పుట్టాల్లో పసుపు కుంకుమ బొట్టు పెట్టి పాలు పోసి హారతులు ఇచ్చి నైవేద్యం సమర్పించి ఇంటి ల్లిపాదికి సుఖ సంతోషాలు ప్రసాదించాలని పాడి పంట లు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.

## మండల స్థాయి ప్రజావా ణిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 17:నారాయణపేట జిల్లాలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభమ య్యాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్ర మాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక లాంఛనం గా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి, వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల స్థాయిలో ప్రజావాణి కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించా రు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పింఛ న్లకు వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ ఆపరేటర్ ను అడిగి తెలు సుకున్నారు. కార్యాలయ కార్య కలాపాలను పారద ర్శకంగా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ అమ రేంద్ర కృష్ణ, ఎంపీడీవో విజ యలక్ష్మి, ఎం ఈ వో బాలా జీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేటలో కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'



నారాయణపేట, ఆగస్టు 17 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణపే ట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో 48 వ రోజు బాటసా రులకు లయ న్స్ క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.350 మందికి అన్నదానం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి మక్తల్ వాడిగోవర్ధన్ తన కుమారుడి జన్మదిన సందర్భంగా స్పాన్సర్ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదల ఆకలి తీర్చడం అభినంద నీయం అన్నారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలని అందుకు తన వంతు సహకారం అందిస్తా నని అన్నారు. ఈ సంద ర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండ గా నిలవడం సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణభటాడ్,ఆంజనేయులు,చక్రవర్తి,కృష్ణమూర్తి,కన్నా జగదీష్, శ్రీనివాస్ లాహోటి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట చివరి వరకు డ్రైనేజీ డివైడర్ నిర్మించాలి ప్రజావాణిలో సర్పంచ్ వినతి




నారాయణపేట ఆగస్టు 17: దామరగిద్ద మండలం బాపన్ పల్లిలో చేపడుతున్న రోడ్డు వెడల్పులో భాగంగా చెరువు కట్ట చివరి వరకు డ్రైనేజీ, డివైడర్ నిర్మించాలనీ గ్రామ సర్పంచ్ టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.గ్రామంలో చెరువు కట్ట మధ్యలోనే డ్రైనేజీ నీటిని వదులు తున్నారని దాంతో కాలు వ్యనిటి తో పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అలాగే డివైడర్ మధ్యలోనే నిర్మించడం వల్ల ప్రమా దాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు,రైతుల సంక్షేమం కోసం చెరువు కట్ట చివరి వరకు డ్రైనేజీ, డివైడర్ నిర్మించాలనీ కోరారు.

## ఎన్నారైల తల్లిదండ్రుల ఆరోగ్యానికి అండగా 'లవ్‌ఎల్డర్ హెల్త్' 'కేరింగ్ బియాండ్ బోర్డర్స్' పేరుతో సమగ్ర ఆరోగ్య సంరక్షణకు శ్రీకారం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా

ఎన్నారైల కుటుంబాలకు

ప్రత్యేక ఆరోగ్య పథకం

వి. ప్రకాష్ చైర్మన్ -

లవ్‌ఎల్డర్ హెల్త్,మాజీ చైర్మన్ -

తెలంగాణ నీరువనరుల అభివృద్ధికార్పొరేషన్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 17( లోకల్ గైడ్ ప్రతినిధి)విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర వృత్తుల్లో స్థిరపడిన ఎన్నారైలు తమ తల్లిదండ్రుల ఆరోగ్యంపై నిరంతరం ఆందోళన చెందుతుంటారు. వృద్ధాప్యంలో వారికి అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సమన్వయం వంటి అంశాలు ఎన్నారై కుటుంబాలకు పెద్ద సవాలుగా మారుతున్నాయి.ఈనేపథ్యంలోఎన్నారైలతల్లిదండ్రులకు అండగా నిలిచేందుకు లవ్‌ఎల్డర్ హెల్త్ సంస్థ 'కేరింగ్ బియాండ్ బోర్డర్స్' పేరుతో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.విదేశాల్లో ఉన్న పిల్లలు తమ తల్లిదండ్రుల ఆరోగ్యాన్ని దూరం నుంచే పర్యవేక్షించేందుకు, అవసరమైన సమయంలో వైద్యసహాయంఅందించేందుకుఈపథకాన్నిరూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నివసించే తల్లిదండ్రులకు సమగ్ర ఆరోగ్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.127 ఆరోగ్య ప్రమాణాలతో వార్షిక పూర్తి శరీర పరీక్షఈ ఆరోగ్య పథకంలో భాగంగా సంవత్సరానికి ఒకసారి 127 కీలక ఆరోగ్య పారామితులతో పూర్తి శరీర ఆరోగ్య పరీక్ష నిర్వహించనున్నట్లు సంస్థ తెలిపింది. సాధారణ ఆరోగ్య పరీక్షలకే పరిమితం కాకుండా వివిధ అవయవాల పనితీరు, జీవక్రియ సంబంధిత సమస్యలు, గుండె సంబంధిత ప్రమాద సూచికలు తదితర అంశాలను కూడా పరీక్షించే విధంగా ప్యాకేజీని రూపొందించారు.పరీక్షల్లో క్యాన్సర్ మార్కర్లు, కార్డియాక్ రిస్క్ మార్కర్లు, కంప్లీట్ హెమోగ్రామ్, పూర్తి మూత్ర విశ్లేషణ, మధుమేహం,.హెచ్ బి ఏ 1 సి , లిపిడ్ ప్రొఫైల్, కాలేయం, థైరాయిడ్, విటమిన్లు, ప్యాంక్రియాస్, మూత్రపిండాలు, ఎలక్ట్రోలైట్స్, ఐరన్ లోపం, టాక్సిక్ ఎలిమెంట్స్ వంటి పలు కీలక ఆరోగ్య అంశాలను చేర్చినట్లు సంస్థ పేర్కొంది.దీంతో ఒకే ప్యాకేజీలో వ్యక్తి ఆరోగ్య పరిస్థితిపై విస్తృతమైన అవగాహన పొందే అవకాశం ఉంటుందని తెలిపింది.ఇంటి వద్దకే నమూనాల సేకరణవృద్ధులు ఆరోగ్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందిని తగ్గించేందుకు ఉచిత గృహ నమూనా సేకరణ సదుపాయం కల్పిస్తున్నట్లు లవ్‌ఎల్డర్ హెల్త్ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రెండు గ్రామాలు లేదా పట్టణాల పరిధిలో ఈ సేవ అందుబాటులో ఉంటుందని తెలిపింది.తల్లిదండ్రులు ఇంటి వద్దే ఉండి ఆరోగ్య పరీక్షలకు అవసరమైన నమూనాలను ఇవ్వగలగడం వల్ల వృద్ధులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంస్థ పేర్కొంది.అత్యవసర పరిస్థితుల్లోనూ ఆరోగ్య సహాయంఆరోగ్య సమస్యలు ఎప్పుడు వస్తాయో చెప్పలేని పరిస్థితుల్లో తల్లిదండ్రులకు అత్యవసర సహాయం అందించేందుకు ప్రత్యేక సేవలను కూడా పథకంలో చేర్చారు. ఇందులో 24 గంటల అత్యవసరఆరోగ్యసంరక్షణ,ఆన్‌లైన్,వైద్యులసంప్రదింపులు, అవసరమైన సందర్భాల్లో ఆసుపత్రులతో సమన్వయం, 24ఇ7 కస్టమర్ కేర్ సపోర్ట్ వంటి సేవలు ఉంటాయని సంస్థ తెలిపింది.అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఎమర్జెన్సీ హెల్త్ కిట్ కూడా అందించే విధంగాపథకాన్నిరూపొందించారు.పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధఆరోగ్యం అంటే కేవలం వ్యాధులకు చికిత్స చేయడం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం కూడా ముఖ్యమని సంస్థ చెబుతోంది. అందుకే సభ్యులకు వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన పోషకాహార, ఆహార ప్రణాళికలు అందించనున్నట్లు తెలిపింది.అదనంగా నెలవారీ న్యూట్రిషనిస్ట్ కాల్స్, వారానికోసారి పోషకాహార ఫాలోఅప్ ద్వారా ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. సహజ సప్లిమెంట్లు సహా అవసరమైన పోషకాహార ఉత్పత్తులకు కూడా యాక్సెస్ కల్పించే విధంగా పథకాన్ని రూపొందించినట్లు వెల్లడించింది.రూ.15 లక్షల ప్రమాద బీమా రక్షణఈ పథకంలో రూ.15 లక్షల ప్రమాద పాలసీ కూడా భాగంగా ఉందని సంస్థ తెలిపింది. ప్రమాదవశాత్తు ఎదురయ్యే పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించేందుకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని పేర్కొంది.అయితే బీమా పాలసీకి సంబంధించిన నిబంధనలు, అర్హతలు, కవరేజీ వివరాలను సభ్యులు ముందుగా తెలుసుకోవాలని సంస్థ సూచించింది.హైదరాబాద్‌లో వైద్య సేవలకు ప్రాధాన్యతవిదేశాల్లో నివసించే ఎన్నారైలు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు సూపర్-స్పెషాలిటీ వైద్యులను సంప్రదించేందుకు ప్రాధాన్యతా అపాయింట్‌మెంట్లు కల్పించనున్నట్లు లవ్‌ఎల్డర్ హెల్త్ తెలిపింది.హైదరాబాద్‌లో ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు ఎన్నారై కుటుంబాలకు కేర్ అసిస్టెన్స్, ఆసుపత్రి సమన్వయం వంటి సేవలను అందించనున్నట్లు పేర్కొంది. అవసరమైన సందర్భాల్లో సూపర్-స్పెషాలిటీ వైద్యుల నుంచి రెండో అభిప్రాయం పొందేందుకు కూడా ప్రాధాన్యతా సదుపాయం ఉంటుందని తెలిపింది. ఈ సేవలకు వర్తించే చోట అదనపు రుసుములు ఉండవచ్చని సంస్థ స్పష్టం చేసింది.అదనపు ఆరోగ్య సేవలకు అవకాశంప్రధాన ఆరోగ్య ప్యాకేజీకి అదనంగా అవసరాన్ని బట్టి పలు యాడ్-ఆన్ సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు సంస్థ తెలిపింది. వీటిలో ఎగ్జిక్యూటివ్ హెల్త్ చెక్, స్కాన్లు, అల్ట్రాసౌండ్, సీటీ యాంజియో తదితర పరీక్షలు, ఆహార అసహన పరీక్ష, ఫార్మాకోజెనోమిక్స్, జన్యు శ్రేణి పరీక్షలు తదితర సేవలు ఉన్నాయని వెల్లడించింది.కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దూరం నుంచే పర్యవేక్షణవిదేశాల్లో ఉండే పిల్లలకు తమ తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షించడం సాధ్యం కాకపోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్య పరీక్షలు, పోషకాహార సూచనలు, వైద్యుల సంప్రదింపులు, అత్యవసర సహాయం వంటి అంశాలను ఒకే వేదిక ద్వారా అందించాలన్నదే లవ్‌ఎల్డర్ హెల్త్ పథకం లక్ష్యంగా కనిపిస్తోంది.లవ్‌ఎల్డర్ హెల్త్ చైర్మన్ వి. ప్రకాష్ మాట్లాడుతూ, ఎన్నారైలు ఎంత దూరంలో ఉన్నా వారి తల్లిదండ్రుల ఆరోగ్య సంరక్షణలో తాము ఒక వారధిగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. గతంలో తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి కార్పొరేషన్‌కు చైర్మన్‌గా పనిచేసిన వి. ప్రకాష్, ఆరోగ్య సంరక్షణను కుటుంబ బంధాలతో అనుసంధానిస్తూ ఈ సేవలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.18 ఏళ్లు పైబడిన వారికి అర్హతఈ ఎన్నారై ఆరోగ్య పథకానికి 18 సంవత్సరాలు పైబడిన వారు అర్హులని సంస్థ తెలిపింది.వ్యక్తిగతఆరోగ్యఅవసరాలను బట్టి పోషకాహార అంచనా, వ్యక్తిగతీకరించిన డైట్ ప్లాన్, వారానికోసారి ఫాలోఅప్, వైద్య సంప్రదింపులు తదితర సేవలను పొందే అవకాశం ఉంటుందని పేర్కొంది.కుటుంబాలకు అనుగుణంగా రెండు చెల్లింపు పథకాలుతల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా 200 అమెరికన్ డాలర్ల చెల్లింపు పథకం, అమెరికా--భారత్‌లోని 10 మంది సభ్యుల కోసం 2,000 అమెరికన్ డాలర్ల గ్రూప్ ప్లాన్‌ను సంస్థ ప్రకటించింది. ఒంటరి తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికను కూడా అందిస్తున్నట్లు తెలిపింది.చెల్లింపు అనంతరం ధృవీకరణ కోసం స్క్రీన్‌షాట్‌ను సంస్థ సూచించిన వాట్సాప్ నంబర్‌కు పంపాలని పేర్కొంది.దూరం ఎంతైనా.. ఆరోగ్య సంరక్షణలో తోడు'తల్లిదండ్రులు భారత్‌లో ఉండగా పిల్లలు విదేశాల్లో నివసిస్తున్న కుటుంబాల్లో ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఆందోళనలను తగ్గించడమే 'కేరింగ్ బియాండ్ బోర్డర్స్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని లవ్‌ఎల్డర్ హెల్త్ తెలిపింది.విదేశాల్లో ఉన్న పిల్లలకు తమ తల్లిదండ్రుల ఆరోగ్యం విషయంలో భరోసా కల్పించడమే మా లక్ష్యం. ఆరోగ్య పరీక్షల నుంచి అత్యవసర వైద్య సహాయం వరకు అవసరమైన సేవలను సమన్వయం చేయడం ద్వారా దూరాన్ని తగ్గించి కుటుంబాలకు అండగా నిలవాలని కోరుకుంటున్నాం" అని సంస్థ ప్రతినిధులు తెలిపారు.మరిన్ని ప్యాకేజీలు, సేవలు, అర్హతలు, నిబంధనలు మరియుచెల్లింపువివరాలకోసంసంప్రదించాలని సూచించారు. సందేహాల కోసం నాగేంద్ర -- వాట్సాప్: 091 8004 247 365, వి. ప్రకాష్: 01 302 694 2999 / 091 9000 950 400, –సంప్రదించవచ్చని తెలిపారు.గమనిక: ఆరోగ్య పరీక్షలు, బీమా, వైద్య సంప్రదింపులు మరియు ఇతర సేవల ఖచ్చితమైన కవరేజీ, అర్హతలు, మినహాయింపులు, రుసుములు సంబంధిత సంస్థ నిబంధనలకు లోబడి ఉంటాయి

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శిగా పెద్దారపు రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

43మందితో జిల్లా కమిటీ, 17మందితో జిల్లా కార్యదర్శి వర్గం

పార్టీ జిల్లా ఏకీకరణ నిర్మాణ జనరల్ బాడీలో ఏకగ్రీవ నిర్ణయం




వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు17(లోకల్ గైడ్ న్యూస్):భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) జిల్లా కార్యదర్శిగా పెద్దారపు రమేష్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 17 మంది జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా 26 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ప్రతినిధులు ఎన్నుకున్నారు ఎం సి పి ఐ (యు) జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పొలిట్ బ్యూరో సభ్యులు మోర్తాల చందర్ రావు పర్యవేక్షణలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.పార్టీ నూతన జిల్లా కార్యదర్శిగా పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా గోనె కుమారస్వామి, సింగతి సాంబయ్య, నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, మంద రవి, వంగల రాగసుధ, కుసుంబ బాబూరావు, మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, కనకం సంధ్య, నాగెల్లి కొమురయ్య, సింగతీ మల్లికార్జున్, మహమ్మద్ రాజా సాహెబ్, బాషిపాక రమేష్, బల్సుకూరి నర్సయ్య, మాలి బాబురావు, (ఆహ్వానితుడు), జిల్లా కమిటీ సభ్యులుగా కొత్తకొండ రాజమౌళి, ఎల్లబోయిన రాజు, గాజుల వెంకటయ్య, బుడిమే సురేందర్, గుగులోత్ అరుణ్, బత్తిని కుమారస్వామి, మహమ్మద్ ఇస్మాయిల్, బండి బుచ్చయ్య, సోమిడి రవి, గణిపాక ఓదేలు, ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, మాలోత్ ప్రత్యూష, పరిమళ గోవర్ధన్ రాజు, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, గటికె జమున, ఉడుత గణేష్, ఎగ్గని మల్లికార్జున్, సింగారపు దాసు, కంకణాల మల్లికార్జున్, అక్బరుద్దీన్ లతో పాటు మరొకరు కో ఆప్షన్ గా ఎన్నికయ్యారు.నూతనంగా తిరిగి ఎన్నికైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసే విధంగా నిర్మాణాన్ని చక్కదిద్దుకొని పార్టీ ఎదుగు దలకు కృషి చేయాలని ఆ దిశలో సమిష్టి నిర్ణయం వ్యక్తిగత బాధ్యత కనుగునంగా ఆందోళన పోరాటం ప్రచారం నిరంతరం జరిగేలా నిర్విరామంగా కృషి చేయాలని ఈ క్రమంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని అదేవిధంగా తనతోపాటు నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సరైన పాత్ర పోషించి ప్రజలకు అండగా పార్టీని నిర్మించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## టి ఆర్ ఎస్ ను బలోపేతం చేయాలి జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 17:తెలంగాణ రక్షణ సేనా పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్అన్నారు.సోమవారం దామరిగిద్ద మండలం నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు.నూతన కమిటీ గ్రామ అధ్యక్షుడిగా కే. పకీరప్ప, ఉపాధ్యక్షుడిగా టి. మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా ఈ. కురుమయ్య, ఉపకార్యదర్శిగా కే. నర్సింలు, యూత్ అధ్యక్షుడిగా కర్రె నాగేష్, సోషల్ మీడియా ఇంచా ర్జిగా సి. లాలప్ప ఎన్నిక య్యారు.అదేవిధంగా మీటింగ్ నిర్వాహకులుగా కే.చంద్రప్ప,కే. నారాయణ, అనంతప్ప,డి.ఆనంద్ కుమార్ వ్యవహరించగా, గ్రామ సభ్యులుగా కే. చిన్న చంద్రప్ప,కే.హనుమంతు తదితరులు ఎన్నికయ్యా రు.నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులను తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు, నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ సన్మానిం చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి లో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేయ దంతో పాటు ప్రజా సమస్య లను గుర్తించి వాటి పరిష్కా రానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.గ్రామ ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమ స్యల పరిష్కారానికి నిరం తరం కృషి చేయాలని, యువతను భాగస్వామ్యం చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో గవినోళ్ల జనార్దన్, పల్లెబండ నర్సింలు, కేశవు లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## కార్మికులకు కనీస వేతనాం 30000 ఇవ్వాలి

సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.... రాష్ట్ర కార్యదర్శి గాదె మహేందర్....వెల్లడి

భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు17(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, కార్మికులకు కనీస వేతనం 30000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ




మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాదె మహేందర్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ కనీస వేతనం రూ. 30000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్య అవసర ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి. కానీ కార్మికులు, ఉద్యోగులు, వేతనాలు, పెన్షన్లు, సామాజిక భద్రత పథకాలు, సంక్షేమ సౌకర్యాలు అదే స్థాయిలో పెరగడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పెరుగుతున్న నిత్యవసర వస్తువులను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు కనీస వేతనం రూ. 30,000 అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కార్తీక్, విద్యుత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శశి కుమార్, నిట్ అధ్యక్షులు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను కాపాడాలి డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి.

హల్ద్వానీ ఘటనపై పేట లో కాంగ్రెస్ సత్యాగ్రహం

నారాయణపేట ఆగస్టు 17:ఉత్తరఖాండ్ రాష్ట్రం లోని హల్ద్వానీ లో జరిగిన కులావివక్ష ఘటనకు నిరస నగా ఏఐసీసీ, టిపిసిసి కమిటీ పిలుపు మేరకు సోమవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ మహాధర్నా నిర్వహించా రు.సీవీఆర్ భవన్ నుంచి కాంగ్రెస్ నాయకు లు,కార్యకర్తలు భారీ ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వ హించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించిన అనంతరం అక్కడే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీ య అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంత రం జరిగిన ఘటన అత్యం త బాధాకరమన్నారు.ప్రజా సభ జరిగిన ప్రదేశాన్ని 'శుద్ధీకరణ' పేరుతో బిజెపి పార్టీ కి చెందిన కొందరు సానుభూతి పరులు గంగ జాలం తో శుభ్రం చేయడం కుల వివక్షకు సంబంధిం చిన ఆలోచనలకు తావిచ్చే చర్యగా కనిపిస్తోందన్నా రు.ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా ఒక వ్యక్తి కులం ఆధారంగా అతని గౌరవాన్ని కించపరి చే చర్యలు జరగడం బాధా కరమన్నారు.అంటరానితనాన్ని రాజ్యాంగం నిషేధించి నప్పటికీ ఇలాంటి ఘటన లు బిజెపి పార్టీ ప్రోత్సహిం చడంసిగ్గుచేటన్నారు.మల్లికార్జున్ ఖర్గే గారికి జరిగిన అవమానం ఒక్క వ్యక్తికి జరిగిన అవమానం కాదని,కుల వివక్షకు వ్యతి రేకంగా పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ జరిగిన అవమాన మని అన్నారు.ఈ ఘటన కు బీజేపీకి చెందిన కొందరు సానుభూతిపరుల ప్రమే యం ఉందని దీనిపై బీజేపీ నాయకత్వం ఘటనను బహిరంగంగా




ఖండిం చి,సమగ్ర విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు.కుల వివక్షను ప్రోత్సహించే చర్యలకు ఎవరి మద్దతు ఉన్నా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఘటనకు బాధ్యు లు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సత్యాగ్రహ దీక్షను జిల్లా కేంద్రానికే పరిమితం చేయ కుండా ప్రతి మండలం,ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలి ఈ ఘటన ను ఖండించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది.ముసాయిదా ఓటర్ల జాబితా వచ్చినప్పుడు కాంగ్రెస్ శ్రేణులు అప్రమ త్తంగా ఉండాలని సూచిం చారు.అర్హులైన ఒక్క ఓట రు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా నిబంధనల ప్రకారం పరిశీలించాలని కోరారు.బూత్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు .బీఎల్ఏలు ఒక్కరే అన్నీ చేయలేరని, ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఇందులో భాగస్వామి కావాలన్నా రు.ఈ కార్యక్రమంలో పేట,కోస్గి, మక్తల్ మార్కెట్ చైర్మన్ లు శివారెడ్డి, భీము లు,రాధ లక్ష్మరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం,జిల్లా అధికార ప్రతినిధి సంతోష్,క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల శివకుమార్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య,మండల, పట్టణ అధ్యక్షులు కోట్ల.రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,అనంద్, విజ్జప్ప గౌడ్,సూర్య ప్రకాష్ రెడ్డి,శివరాంరెడ్డి,బాలయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ లుబండి.వేణుగోపాల్,సుధాకర్,ఎండి.గౌస్,నరహరి,వైస్ చైర్మన్ కె. హన్మం తు,బోయ. శరణప్ప,పళ్ళ అనిల్,పిఏసిఎస్ చైర్మన్ ఈదప్ప,నిరంజన్ రెడ్డి కౌన్సిలర్లు రాజేష్ ఘాట్, కుర్వ మనోజ్,శంకర్,ఉగ్గు రాజు,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,యూత్ జిల్లా అధ్యక్షులు కోట్ల.మధుసూదన్ రెడ్డి,యూత్ మండల అధ్యక్షులు మహేష్, సర్ఫరాజ్, వేణు గౌడ్,అఖిల్ రెడ్డి,యస్సి సెల్ మండల అధ్యక్షులు చంద్రయ్య,శ్రీను,చందర్, రాజేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## 'పొంగులేటి' అభయం.. నిరుద్యోగులకు 'రైట్ ఛాయిస్'!

## ఖమ్మం, కొత్తగూడెంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్

పోస్టర్‌ను ఆవిష్కరించిన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి




ఖమ్మం,ఆగస్టు17: లోకల్ గైడ్:పోలీస్ కొలువు సాధించి ఖాకీ డ్రెస్‌లో చూడాలనే పేద తల్లిదండ్రుల కలలకు, నిరుద్యోగ యువత పట్టుదలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉచిత కోచింగ్ కొండంత అండగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అభ్యర్థుల కోసం ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2016లోనే పొంగులేటి ఉచిత కోచింగ్ ద్వారా వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి నిలదొక్కుకున్నారని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన అత్యుత్తమ ఫ్యాకల్టీలతో నాణ్యమైన బోధన అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ప్రతిరోజూ మాక్ టెస్టులు, ఉచితంగా ప్రింటెడ్ స్టడీ మెటీరియల్, వారానికోసారి గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ ఫలితమే లక్ష్యంగా తరగతులు నడుస్తాయన్నారు.రాష్ట్రంలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉన్న 'రైట్ ఛాయిస్ అకాడమీ' చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ నేతృత్వంలో ఈ పొంగులేటి ఉచిత శిక్షణ సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. గతంలో 2016లో పొంగులేటి-రైట్ ఛాయిస్ కలయికలో ఇచ్చిన శిక్షణ ద్వారా ఒకే బ్యాచ్ నుంచి ఏకంగా 326 మంది కానిస్టేబుళ్లు, 18 మంది ఎస్ఐలు ఎంపికై చరిత్ర సృష్టించారని కిరణ్ గుర్తుచేశారు. ఉద్యోగం సాధించాలనే బలమైన సంకల్పం ఉన్న ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.శిక్షణ పొందేందుకు అభ్యర్థులు తమ వివరాలను (పేరు, ఫోన్ నంబర్, గ్రామం, మండలం, నియోజకవర్గం) క్రింది నంబర్లకు వాట్సాప్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా అభ్యర్థులు 8985095599, భద్రాద్రి కొత్తగూడెం అభ్యర్థులు 8985096699 సంప్రదించాలని మెండెం కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కోసూరి శ్రీను, కొప్పుల అశోక్ , బజ్జూరి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, వెన్నుపూసల సీతారాములు, బానోత్ కిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ చాట్ బాట్ కు ఏఐ అనుసంధానం

విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా టీజీ ఎన్పీడీసీఎల్ ఏఐ

వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా 24/7 సేవలు -- ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన

ఖమ్మం,ఆగస్టు,17: లోకల్ గైడ్:విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను ఇంటి నుంచే తెలియజేసి అవసరమైన సేవలను పొందేలా సంస్థ అనేక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు.ఇందులో భాగంగా 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉండే వాట్సాప్ చాట్‌బాట్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవల వివరాలు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్ తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు.వాట్సాప్ చాట్‌బాట్ నంబర్: 87124 81489వినియోగదారులు పై నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో హ్రు అని మెసేజ్ పంపడం ద్వారా అందుబాటులో ఉన్న వివిధ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్, సోలార్ , కు సంబంధించిన సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చన్నారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ 1912, ఏ ఐ వాట్సాప్ చాట్‌బాట్, మొబైల్ యాప్, వెబ్ సైట్ తదితర ఆధునిక సేవా మార్గాలను మరింత బలోపేతం చేసిందని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను నమోదు చేసి, వాటిని సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు."వినియోగదారుల సంతృప్తే సంస్థకు అత్యంత ప్రాధాన్యత. ప్రతి విద్యుత్ వినియోగదారుడికి వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తున్నాం" అని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.సాంకేతికతతో సేవలు.. వేగవంతమైన స్పందనతో పరిష్కారం.. వినియోగదారుల సంతృప్తే టీజీ ఎన్పీడీసీఎల్ లక్ష్యం" అని స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు

## త్వరితగతిన పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 17: లోకల్ గైడ్:ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వే నెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దున ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని, 1950 మ్యాపు ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## • నవీన్ కుటుంబానికి బీఆర్ఎస్ భరోసా మాజీ ఎంపీపీ దేవుల నాయక్‌ను పరామర్శించిన లకావత్ గిరిబాబు

## నవీన్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17(లోకల్ గైడ్ ) : కారేపల్లి మండలంలోని వెంకటయ్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు బానోత్ నవీన్ ఇటీవల విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సోమవారం నవీన్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటయ్య తండాలోని బానోత్ దేవుల నాయక్ నివాసానికి చేరుకున్న లకావత్ గిరిబాబు, నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ దేవుల నాయక్‌తో పాటు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. నవీన్ అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి బాధలో తాము భాగస్వాములమని గిరిబాబు తెలిపారు. నవీన్ మృతి పట్ల వైరా నియోజకవర్గ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని, ఈ ఘటన అందరినీ కలచివేసిందని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నాయకులు, నవీన్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బాధిత కుటుంబానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, ఉన్నాం వీరేందర్, బత్తుల శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, ధరావత్ మంగీలాల్, బానోతు రూపుల, అజ్మీరా వీరన్న, భూక్యా రాంకిషోర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# హెచ్ఐవీ ఎస్టీఐలపై అవగాహనతో పాటు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఇండియా ఫైట్స్ హెచ్ఐవీ అండ్ ఎస్టీఐ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

గోప్యమైన స్వీయ అంచనా కోసం క్యూఆర్ కోడ్ వినియోగించుకోవాలి

1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ద్వారా ఉచితంగా గోప్యమైన సహాయం పొందవచ్చు



ఖమ్మం, ఆగస్టు-17: లోకల్ గైడ్:హెచ్ఐవీ, ఎస్టీఐలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, అనుమానం ఉన్నప్పుడు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, సకాలంలో పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించేందుకు చేపడుతున్న ఇండియా ఫైట్స్ హెచ్ఐవి అండ్ ఎస్టీఐప్రచారంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హెచ్ఐవీ లేదా ఎస్టీఐలకు సంబంధించి ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన పొందాలని సూచించారు. అవసరమైన వారు సకాలంలో పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు తగిన చికిత్స, సేవలు పొందాలని తెలిపారు.క్యూఆర్ కోడ్ ద్వారా గోప్యమైన స్వీయ అంచనాజాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (చీూజా) ఆధ్వర్యంలో బ్రేక్ ఫ్రీ ప్రచారంలో భాగంగా హెచ్ఐవీ, ఎస్టీఐలకు సంబంధించిన డిజిటల్ స్వీయ అంచనా సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అధికారిక ప్రచార పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి, వ్యక్తిగత ఆరోగ్యం, వ్యాధుల బారిన పడే ప్రమాదానికి సంబంధించిన సులభమైన ప్రశ్నలకు గోప్యంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా స్వీయ అంచనా చేసుకోవచ్చని వివరించారు.స్వీయ అంచనా అనంతరం అవసరమైన నివారణ చర్యలు, ఆరోగ్య సంబంధిత మార్గదర్శకాలు, సమీపంలోని పరీక్షా కేంద్రాలు, ఇతర వైద్య సేవల వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు:హెచ్ఐవీ, ఎస్టీఐలకు సంబంధించిన సందేహాలు, సమాచారం లేదా సహాయం కోసం 1097 జాతీయ టోల్‌ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఈ సేవ ద్వారా గోప్యంగా, ఉచితంగా అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం పొందవచ్చని పేర్కొన్నారు.హెచ్ఐవీ, ఎస్టీఐలపై అపోహలు, భయాలను తొలగించి ప్రజల్లో సరైన అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు కొనసాగించాలి..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ల కేటాంపు లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పతకాలు కొనసాగించాలని టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల



భూపాల్ రెడ్డి ,నోముల భరత్ కుమార్ లు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు అనంతరం సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్... పథకాలను రద్దు చేయడానికి పూనుకున్నదని, ఈ పథకాలపై కోర్టులో కేసు ఉన్నది అని తెలియదా, కావాలనే సరైన వాదనలు వినిపించకుండా కోర్టులో వ్యతిరేక తీర్పు వచ్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అని తెలిసినప్పటికీ పథకాలను నీరుగార్చటానికి ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు.నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో డబ్బులు తీసుకొని అనర్హులకు ఇండ్లు కేటాయించారని వీటిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామచంద్రు నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ నగర /మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,దేప వెంకట్ రెడ్డి ఐతగొని యాదయ్య...రావుల శ్రీనివాస రెడ్డి..కార్పొరేటర్లు.. పెటిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా,దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్. దండంపల్లి సత్తయ్య,కందుల లక్ష్మయ్య..సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, రంజిత్,వజ్జే శ్రీనివాస్ జహంగీర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్య లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదారంలో మురిసిన గిరిజన సంస్కృతి.. ఘనంగా తీజ్ వేడుకలు!

మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు

మిషన్ వాక్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి, ఆర్మీ సోల్జర్ దశరథ్ ప్రత్యేక భాగస్వామ్యం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగష్టు 17 (లోకల్ గైడ్ ) : గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాదారం మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మిషన్ వాక్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి, ఆయన మిత్రుడు, ఆర్మీ సోల్జర్ దశరథ్ పాల్గొని గిరిజన సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములయ్యారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మాదారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తులు, ఆచార వ్యవహారాలతో తీజ్ వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గిరిజన సమాజం తరతరాలుగా పాటిస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాదావత్ రవి మాట్లాడుతూ గిరిజన సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు.మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మిషన్ వాక్ సభ్యులు డాక్టర్ హాజ్రా, షేర్ ఖాన్, సాయి, నరేష్ రంగ, భద్రు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గిరిజన సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో తీజ్ సంబరాలు కన్నుల పండువగా ముగిశాయి.

# కళ్యాణ లక్ష్మి, రైతు బీమా పథకాలను కొనసాగించాలని

బిఆర్ఎస్ నాయకుల ధర్నా




కామారెడ్డి జిల్లా, ఆగస్టు 17 లోకల్ గాడ్కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వం నీరు గారుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,రైతు బీమా పథకాలను కొనసాగించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు రామారెడ్డి బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి తహసీల్దార్ కి మెమోరండం సమర్పించడం



జరిగింది. భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి ఆదేశాల మేరకు, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ , ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించాలని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్,రైతు బీమా పథకాలను ప్రభుత్వం రద్దు చేసే ఉద్దేశంతో ఉన్నట్లు ప్రజల్లో ఆందోళన నెలకొంది. కావున ఈ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మండలప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, మాజీ రైతు బంధు మండలం అధ్యక్షులు నారాయణ రెడ్డి, పోతునూరి ప్రసాద్, పడిగేల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్లో ఉంచకూడదు.

నిర్ణీత గడువులు అర్జీల పరిష్కారం జరగాలి అదనపు కలెక్టర్



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 17ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండ చూడలిఅత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్లు రాజేశ్వర్పత్రికా ప్రకటనఆగస్టు 17-2026 - ఆదిలాబాద్ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్లు రాజేశ్వర్ ఆర్ఎస్ చిత్రు,అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్రవంతి, డిఆర్డిఏ రవీందర్ రాథోడ్, ఏవో వర్ణ,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ఎస్ చిత్రు,అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్రవంతి, డిఆర్డిఏ రవీందర్ రాథోడ్, ఏవో వర్ణ,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి మండల స్థాయిలోనూ ప్రజావాణి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 17 ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలోనే కాకుండా నేటి నుంచి మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా సంబంధిత మండలాల అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించే మండల స్థాయి ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై ఆర్జీలను సమర్పించవచ్చున్నారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులను సంబంధిత అధికారులు నిర్దేశిత సమయంలోగా పరిష్కరిస్తారన్నారు. ప్రజలు చిన్న చిన్న సమస్యలకే కలెక్టరేట్ వరకు రావాల్సిన అవసరం లేకుండా ఆయా మండలాల్లోనే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల సంబంధిత మండలాధికారులు మండల స్థాయి ప్రజావాణికి సకాలంలో విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో నల్గొండ ఎంపీడీవో కు వినతి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. సోమవారం స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ప్రజావాణిలో నల్గొండ మండలంలో గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కళు ్ళ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న నల్గొండ ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండా వెంకన్న మాట్లాడుతూగీత కార్మికులకు పెన్షన్లు రాక ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న, వాటిని పరిష్కరించాలని , అర్హత కలిగిన ప్రతి కల్లుగీత కార్మికునికి పెన్షన్ మంజూరు చేయాలని . పి ఎఫ్ టి ఉన్న దగ్గర లైసెన్స్ పెడితే సరిపోతుందని టి సి ఎస్ దగ్గర ఐడెంటి కార్డు జిరాక్స్ ఇస్తే సరిపోతుందని అని స్థానిక పంచాయతీ కార్యదర్శులు ధ్రువీకరణ పత్రాలు తేవాలని ఈత కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించినారు. ఈ కార్యక్రమంలో ఉప్పల గోపాల్ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్ గోవర్ధన్ నేలపట్ల నరసింహా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# విదేశీ కలుపు జాతి మొక్కల నిర్మూలనపై అవగాహన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 17 లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆక్రమణ జాతి కలుపు మొక్కల గుర్తింపు, నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్ వై గిరి, అసిస్టెంట్ కలెక్టర్ రవి తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆక్రమణ జాతి కలుపు మొక్కలను అధికారులు, సిబ్బంది గుర్తించి తొలగించారు. ఆక్రమణ జాతి మొక్కల వ్యాప్తిని అరికట్టాలనే సంకల్పానికి ప్రతీకగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన 'థంబ్స్ డౌన్' సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ప్రదర్శించారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కలు పంటల ఉత్పాదకతను తగ్గించడంతో పాటు స్థానిక వృక్షజాతుల పెరుగుదలను అడ్డుకుంటాయని, జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తాయని తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో వీటి వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి శాఖ అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఆక్రమణ జాతి మొక్కల నిర్మూలన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మేట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కల వల్ల వ్యవసాయం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులు, జీవ వైవిధ్యంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. వీటి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈకో ఫాన్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ తెలంగాణలో సాధారణంగా కనిపించే ప్రధాన ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి శాఖ తమ కార్యాలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం అధికారులు, సిబ్బంది ఆక్రమణ జాతి కలుపు మొక్కల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు.

# కల్యాణ లక్ష్మీ రద్దుచేస్తే ఆందోళన తీవ్రం చేస్తాం

బి ఆర్ ఎస్ హెచ్చరిక



నారాయణపేట ఆగస్టు 17:పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలవాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కల్యాణ లక్ష్మీ,,షాది ముబారక్ పథకం అమలు చేసిందని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు.కానీ చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపర్థకాన్ని రద్దు చేయాలని కుట్ర పన్నిందని ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం ముందు బి ఆర్ ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ముందు కల్యాణ లక్ష్మీ పథకం కింద లక్ష రూపాయల తోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి తులం బంగారం మాటెత్తకుండ ఇప్పుడు ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నదని అన్నారు.ఈ పథకాన్ని రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్ సాగర్,ప్రతాప్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,పి.రాములు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డులు అందుకున్న చర్ల ఎంపీడీవో ఈదయ్య , తహసీల్దార్ శ్రీనివాస్ కు ఘన సన్మానం





చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :ఉత్తమ ఎంపీడీఓగా, ఉత్తమ ఏఈఆర్ఓగా అవార్డులు అందుకున్న చర్ల మండల అధికారులను తుడుందెబ్బ బృందం ఘనంగా సన్మానించింది. సోమవారం చర్ల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్ల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ అవార్డు అందుకున్న సందర్భంగా తుడుందెబ్బ నాయకులు ఎంపీడీఓను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. చర్ల తహసీల్దార్ ఉత్తమ ఏఈఆర్ఓగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకోవడం చర్ల మండల ప్రజలకు గర్వకారణమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించే అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో ఉండటం అభినందనీయమని అన్నారు. చర్ల ఎంపీడీఓకు ఉత్తమ ఎంపీడీఓ అవార్డు రావడం, తహసీల్దార్‌కు ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ, తహసీల్దార్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి వెంకటరావు, మండల యువ నాయకులు పూనెం రవికిరణ్, పురిటి ప్రశాంత్, ఇర్ప అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులపంచమి...



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 17: ఉమ్మడిజిల్లాలో నాగుల పంచమిని వేడుకను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పాము పుట్టల్లో పాలుపోసి తమ మొక్కులు తీర్చుకున్నారు.నగరంలోని ఐటీఐ క్రీడామైదానంలో ఉన్న పాము పుట్టలో మహిళలు పెద్ద ఎత్తున పాలు పోశారు. ఈ సందర్భంగా మొక్కులు తీర్చుకున్నారు. అలాగే రేణుకానగర్?, పవర్?హౌస్? తదితర ప్రాంతాల్లో పాముపుట్టల వద్ద, నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక పూజులు నిర్వహించారు.ముప్కాల్? మండలంలో పడిలేచిన మర్రిచెట్టు వద్ద ముప్కాల్ మండలం లో పడిలేచిన మర్రిచెట్టు వద్ద భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు. నాగుల పంచమి సోమవారం రావడంతో భక్తులు పోటెత్తారు. భక్తులు నాగదేవతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. నాగులచవితి సందర్భంగా మర్రిచెట్టు పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: ఇలకపల్లి రాంరెడ్డి



## ఆమనగల్లు లో మండలంలో ప్రజావాణి

ప్రజల నుంచి 27 వినతులు స్వీకరణ -- సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు




లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 17:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 27 వినతులు స్వీకరించారు.విభాగాల వారీగా పరిశీలిస్తే.. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 15 వినతులు, వ్యవసాయ శాఖకు 3, రెవెన్యూ శాఖకు 2, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 2, మున్సిపల్ శాఖకు 2, విద్యుత్ శాఖకు 1, బీసీ సంక్షేమ శాఖకు 1, సాంఘిక సంక్షేమ శాఖకు 1 చొప్పున వినతులు అందాయి.

ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతి ని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అధికారులు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన వినతుల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చేపట్టిన చర్యల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## వృద్ధులకు అండగా లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాలు

65 మందికి కంటి పరీక్షలు.. 32 మంది తదుపరి చికిత్సకు తరలింపు



లోకల్ గైడ్,ఆమనగల్లు, ఆగస్టు 17.వృద్ధులు, కంటి చూపు మందగించిన వారికి అండగా నిలుస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు అభినందనీయమని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎం. చంద్రశేఖర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని లయన్ రామ్ రెడ్డి విజన్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో కంటి వైద్యులు మొత్తం 65 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం, తదుపరి చికిత్స అవసరమైన 32 మందిని రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్‌కు తరలించినట్లు లయన్స్ క్లబ్ పీఆర్ఓ పాషా తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వృద్ధులు, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కంటి పరిశుభ్రత పాటిస్తూ తమ కళ్లను కాపాడుకోవాలని కోరారు.అదేవిధంగా, మరణానంతరం తమ కళ్లను దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కంటి దానం ద్వారా చూపు కోల్పోయిన వారికి వెలుగును అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి. యాదయ్య, లయన్స్ సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, క్లబ్ పీఆర్ఓ పాషా, శిరీష ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహం నిర్మాణంలో రహదారి సమస్యను పరిష్కరించాలి



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 17:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పట్టణంలోని బీసీ వసతి గృహం పునర్నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో తమ కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి, గేటు ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యేకు కాలనీ వాసులు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ప్రజావాహిని లో దరఖాస్తు ఇచ్చారు.వినతిపత్రం లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆమనగల్లు పట్టణం లో సాయి నగర్ కాలనీ, శ్రీనివాస కాలనీ 6వ వార్డుకు చెందిన ప్రజలు బీసీ వసతి గృహం పునర్నిర్మాణం చేపడుతున్నందుకు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే వసతి గృహం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ కారణంగా కాలనీ ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుతం మెయిన్ రోడ్డు నుంచి వసతి గృహం వైపు వివిధ రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఇది భవిష్యత్తులో నిర్మాణంలో ఆగిపోయిన ఇంటిగ్రేట్ మార్కెట్ ప్రధాన రహదారి కూడా అవుతుంది.నిర్మాణ పనుల్లో భాగంగా ప్రహరీ గోడను నిర్మించడం వల్ల రహదారి ఇరుకుగా మారే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాలనీ ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడను మరోసారి పరిశీలించాలని కోరారు.ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా కొంత మేరకు గేటు ఏర్పాటు చేసి, రహదారికి అవసరమైన స్థలం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిశీలించి తగిన పరిష్కారం చూపితే కాలనీ వాసులతో పాటు ఇతర ప్రజలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాఫీగా సాగుతాయని వారు తెలిపారు.కాలనీ ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్‌గా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) తెలంగాణ విమోచన ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్‌గా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు.తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు కు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడా తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్‌గా పనిచేసి అనేక కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం తనకు ఉందని, ఇప్పుడు అప్పగించిన బాధ్యతను కూడా పూర్తి అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు.సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, అప్పటి హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని, రజాకారుల దాష్టీకానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. చివరకు అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి సంవత్సరం స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వారి పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17కు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించిందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో నిర్వహిస్తూ, తెలంగాణ విమోచన పోరాటం మరియు అమరవీరుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు.రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరచడం సరికాదని అన్నారు. నిజాం, రజాకారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల త్యాగాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి, తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్తామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు."తెలంగాణ విమోచన పోరాటం మన చరిత్ర.. అమరవీరుల త్యాగం మన స్ఫూర్తి. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించే వరకు బీజేపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుంది." అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలి

ఎండీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నిరసన -- ప్రభుత్వానికి వినతిపత్రం

మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కామేపల్లి గ్రామ శాఖ నాయకులు కన్నమాల రాంబాబు ఆధ్వర్యంలో ఆందోళన



ఖమ్మం జిల్లా, కామేపల్లి, ఆగస్టు 17 ( లోకల్ గైడ్ ) : కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కామేపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కామేపల్లి గ్రామ శాఖ నాయకులు కన్నమాల రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఎండీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పేద కుటుంబాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని కోరుతూ ఎండీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంతోటి అచ్చయ్య మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిందని తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కల్యాణ లక్ష్మి పథకం కింద అందించే ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీని విస్మరించిందని అచ్చయ్య విమర్శించారు. పేదల ఆడపిల్లల వివాహాలకు ఎంతో అండగా నిలిచిన సంక్షేమ పథకాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై హైకోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలు, రైతులు, మహిళలకు సంబంధించిన సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సమా మోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాస్, కాట్రాల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మూడు కృష్ణ ప్రసాద్, బొడంపూడి బుచ్చిబాబు, కృష్ణారెడ్డి, సర్పంచ్ నాగమణి, కిషన్, ముత్తబోయిన రామూర్తి, చిప్పలపల్లి ప్రసాద్, అనూరి ప్రసాద్, మంచల వెంకన్న, తాటిపల్లి నరసింహారావు, షేక్ నాగుల్ మీరా, మంద రాజు, బానోత్ రవి, గునిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పీసీసీ చీఫ్? ఇంటి ముట్టడికి పీడీఎస్?యూ యత్నం.....

ఫీజు రీయింబర్స్?మెంట్?, స్కాలర్?షిప్?లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్?యూ నాయకులు డిమాండ్?



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 17: విద్యార్థుల ఫీజు రీయింబర్స్?మెంట్? స్కాలర్?షిప్?లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్?యూ నాయకులు డిమాండ్? చేశారు. సోమవారం నిజామాబాదు నగరంలోని పీసీసీ చీఫ్? బొమ్మ మహేష్? కుమార్? గౌడ్ ?ఇంటిని ముట్టడించేందుకు యత్నించారు.ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని నాల్గో టౌన్? పరిధిలోని బస్వా గార్డెన్? సమీపంలో ఉన్న పీసీసీ చీఫ్? ఇంటికి పీడీఎస్?యూ నాయకులు చేరుకున్నారు. ఏళ్లుగా పెండింగ్?లో ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్?, స్కాలర్?షిప్?లు విడుదల చేయాలని డిమాండ్? చేశారు. సమాచారం అందుకున్న నాల్గో టౌన్? పోలీసులు వెంటనే స్పందించారు. పీడీఎస్?యూ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీ?స్?స్టేషన్?కు తరలించారు.

## డీసీసీ కార్యాలయం ఎదుట బీజేవైఎం 'వందేమాతరం' గీతాలాపన...



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 17: నిజామాబాద్? నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట బీజేవైఎం నాయకులు వందేమాతరం గీతాలాపన చేశారు. బీజేవైఎం నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్? అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ వందేమాతర గీతాలాపన చేయలేదని బీజేవైఎం నాయకులు ఆరోపించారు. వారికి వందేమాతర గీతం ఎలా పాడాలనేది నేర్పించేందుకు తాము కాంగ్రెస్? కార్యాలయానికి వచ్చామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట వందేమాతరం గీతాలాపన చేశామన్నారు. అయితే అప్పటికే అప్రమత్తమైన పోలీసులు బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. వారిని అక్కడి నుంచి స్థానిక పోలీస్?స్టేషన్?కు తరలించారు. అంతకుముందు కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, పోలీసులకు మధ్య కాసేపు తోపులాట జరిగింది. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్?, కార్పొరేటర్లు కల్పె అర్చన చిరంజీవి, సుధీర్?, శశాంక్?, శ్రావణ్? పలువురు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తక్షణ ఆదేశాలు



ఖమ్మం జిల్లా , వైరా : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : వైరా నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, సాగునీటి సమస్య, ఖరీఫ్ పంటల నమోదు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. రైతుల ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.యూరియా బుకింగ్ విధానాన్ని సరళీకరించాలిజిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. చంద్రావతి తెలిపారు. రైతులకు దూర ప్రాంతాల్లోని డీలర్ల వద్ద బుకింగ్ రావడం, స్థానికంగా యూరియా స్టాక్ అందుబాటులో లేకపోవడం, సర్వర్ డౌన్, ఓటీపీ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.జిల్లా యూనిట్‌కు బదులుగా మండలం లేదా సమీప మండలాల సమూహాన్ని యూనిట్‌గా తీసుకొని యూరియా పంపిణీ చేయాలని కోరారు. వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అవసరమైన మేరకు యూరియాను కేటాయించి, ముందస్తుగా బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండే పని వేళల్లో యాప్ బుకింగ్ సదుపాయాన్ని కల్పించాలని, అవసరమైన రైతులకు ఏఈఓల ద్వారా సహాయక బుకింగ్ చేసే విధానాన్ని అమలు చేయాలని కోరారు. సర్వర్, ఓటీపీ సమస్యలు తలెత్తినప్పుడు రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ బుకింగ్ విధానాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.టెయిల్‌ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించాలివైరా కాలువ ద్వారా టెయిల్‌ఎండ్ గ్రామాల వరకు సాగునీరు సక్రమంగా చేరేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డా. చంద్రావతి కోరారు. నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, గ్రామాల వారీగా నీటి విడుదల, రొటేషన్ షెడ్యూల్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.కాలువల్లో ఉన్న అడ్డంకులను తొలగించడంతోపాటు అక్రమ నీటి మళ్లింపులను అరికట్టి చివరి ఆయకట్టు రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలని కోరారు. నీటి కొరత కారణంగా రైతులు పండించిన పంటలు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి రైతు పంటను నమోదు చేయాలిఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటల నమోదుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డా. చంద్రావతి కోరారు. ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించి రైతులు సాగు చేసిన పంటలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఒక్క రైతు కూడా పంట నమోదు ప్రక్రియలో మినహాయింపునకు గురికాకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిర్ణీత గడువులో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.అలాగే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్నీ సంచులు, తూకం, రవాణా తదితర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని కోరారు. కొనుగోలు చేసిన పంటలకు రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ సానుకూల స్పందనమాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి అందజేసిన వినతిపత్రాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా సరఫరా, వైరా కాలువ సాగునీరు, ఖరీఫ్ పంటల నమోదు, పంటల కొనుగోలు ఏర్పాట్లపై వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్‌కు డా. బానోత్ చంద్రావతి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు.

## సైబరాబాద్‌లో తొలి సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కేంద్రం

గౌలిదొడ్డిలో ప్రారంభం.. రోజుకు 100 టన్నుల నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సామర్థ్యం

రోడ్లు, చెరువులు, ఖాళీ స్థలాల్లో అక్రమ డంపింగ్‌కు చెక్: జయేశ్ రంజన్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)సైబరాబాద్‌లో భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల (కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్--సీ అండ్ డీ) నిర్వహణను మరింత పటిష్టం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), హైదరాబాద్ సీ అండ్ డీ వేస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో గౌలిదొడ్డిలో ఏర్పాటు చేసిన సైబరాబాద్ తొలి ప్రత్యేక సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కేంద్రం రోజుకు 100 టన్నుల వరకు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంది.మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జయేశ్ రంజన్, ఐఏఎస్ కేంద్రాన్ని ప్రారంభించారు. సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్ సమక్షంలో కార్యక్రమం జరిగింది.అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్టఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. నగరంలోని రోడ్లు, జలాశయాలు, ఖాళీ స్థలాలను పరిరక్షించేందుకు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గౌలిదొడ్డిలో ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల బదిలీ కేంద్రం ద్వారా నిర్మాణ వ్యర్థాలను క్రమబద్ధంగా సేకరించి, అధికారిక ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించే వ్యవస్థఅందుబాటులోకి వచ్చిందని తెలిపారు.సుస్థిర పట్టణాభివృద్ధికి ఈ విధానం దోహదపడటంతో పాటు సైబరాబాద్ ప్రాంతంలోపరిశుభ్రతనుమెరుగుపరుస్తుందనిచెప్పారు.బిల్డర్లు, ప్రజలకు సులభతర సేవలుసీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన మాట్లాడుతూ గౌలిదొడ్డి కేంద్రం ద్వారా బిల్డర్లు, కాంట్రాక్టర్లు, నగరవాసులు తమ నిర్మాణ వ్యర్థాలను బాధ్యతాయుతంగా తరలించేందుకు సులభమైన మార్గం ఏర్పడిందన్నారు. తక్కువ పరిమాణంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే పౌరుల కోసం సీఎంసీ రీజనబుల్ ఛార్జీలతో ఆన్-డిమాండ్ కలెక్షన్ సేవలను కూడా అందిస్తుందని తెలిపారు.నిర్మాణ వ్యర్థాలను రోడ్ల పక్కన, చెరువుల సమీపంలో, ఖాళీ స్థలాల్లో ఎక్కడపడితే అక్కడ వేయవద్దని ఆమె ప్రజలను కోరారు. అక్రమంగా వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శక నిర్వహణగౌలిదొడ్డి కేంద్రంలో నిర్మాణ వ్యర్థాల పరిమాణాన్ని కచ్చితంగా కొలిచి నమోదు చేసేందుకు ఇంటిగ్రేటెడ్ వేబ్రిడ్జ్, డేటా రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కేంద్రానికి వచ్చే వ్యర్థాల అసలు బరువు ఆధారంగానే రుసుము నిర్ణయించడంతో బిల్లింగ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని అధికారులు తెలిపారు.అదేవిధంగా కేంద్రం నిరంతరం సీసీటీవీ నిఘాలో పనిచేస్తుంది. సేకరించిన వ్యర్థాలనుఅధికారికప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి, వాటిలో తిరిగి ఉపయోగపడే వనరులను పునరుద్ధరించనున్నారు.ఎనిమిది ప్రధాన ప్రాంతాలకు సేవలుగౌలిదొడ్డి సీ అండ్ డీ వ్యర్థాల కేంద్రం కొండాపూర్, మసీద్‌బండ, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, నార్సింగి, మణికొండ,నల్లగండ్ల,శేరిలింగంపల్లిప్రాంతాలకు సేవలు అందించనుంది. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సాధారణ పౌరులు తమ నిర్మాణ వ్యర్థాలను నిర్దేశిత కేంద్రానికి తరలించే అవకాశం కల్పించారు.నాలుగు కేంద్రాల్లో ఇదే మొదటిదిసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నాలుగు సీ అండ్ డీ వ్యర్థాల బదిలీ కేంద్రాల్లో గౌలిదొడ్డి కేంద్రం మొదటిది. వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ప్రాంతాలకు సమీపంలోనే సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అక్రమ డంపింగ్‌ను అరికట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.వికేంద్రీకృత విధానం ద్వారా వ్యర్థాల సేకరణ, రవాణా సమయం, వ్యయం తగ్గడంతో పాటు అధికారిక ప్రాసెసింగ్ కేంద్రాలకు వ్యర్థాలను వేగంగా తరలించే అవకాశం ఏర్పడుతుంది.సర్క్యులర్ ఎకానమీకి ఊతంరీ (రీ) సంస్థ సర్క్యులర్ ఎకానమీ బిజినెస్ హెడ్ కృష్ణ తోట మాట్లాడుతూ.. నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రాంతాలకు సమీపంలోనే క్రమబద్ధమైన సేకరణమౌలికవసతులుఅందుబాటులోకి రావడం సమర్థవంతమైన సీ అండ్డీవ్యర్థాలనిర్వహణకు తొలి అడుగు అన్నారు.కచ్చితమైన తూకం, డిజిటల్ రికార్డులు, పారదర్శక పర్యవేక్షణతో గౌలిదొడ్డి కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. వ్యర్థాల అక్రమ డంపింగ్‌ను అడ్డుకోవడం, వాటి నుంచి తిరిగి ఉపయోగపడే వనరులను వెలికితీయడం, నిర్మాణరంగంలోపునర్వినియోగాన్ని పెంచడమే లక్ష్యమన్నారు.మరో మూడు కేంద్రాలకు ప్రణాళికసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో మూడు సీ అండ్ డీ వ్యర్థాల బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తే సైబరాబాద్ అంతటా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల సేకరణ నుంచి రవాణా,ప్రాసెసింగ్,వనరులపునరుద్ధరణ వరకు సమగ్ర వ్యవస్థఏర్పడనుంది.నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కాంక్రీట్, ఇటుకలు, రాళ్లు, మట్టి తదితర వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోకుండా ఈ వ్యవస్థ కీలకంగా మారనుంది. పరిశుభ్రమైనసైబరాబాద్‌తోపాటుసుస్థిరపట్టణాభివృద్ధికి ఈ కేంద్రాలు దోహదపడనున్నాయని అధికారులు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను
## సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- ప్రజావాణికి 93 పిర్యాదుల స్వీకరణ.



మహబూబ్నగర్ ఆగస్టు 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు. ప్రజావాణిలో 93 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తున్నందున, వాటి పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## 'వ్యసన ముక్త్ భారత్' కోసం
## అధికారులతో బ్రహ్మకుమారీల ప్రతిజ్ఞ



మహబూబ్ నగర్ ఆగస్టు 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) ప్రజావాణి కార్యక్రమం అనంతరం బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వ్యసన ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారీల ప్రతినిధులు మాట్లాడుతూ, వ్యసన ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో ప్రతిజ్ఞ చేయించాలనే లక్ష్యంతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుంచి 20వ తేదీ వరకు దాది ప్రకాశ్‌మణి స్మారకార్థం రక్తదాన



శిబిరాలు, వ్యసన విముక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మద్యం, పొగాకు, మాదకద్రవ్యాలతో పాటు మొబైల్ ఫోన్, స్క్రీన్ వినియోగం, ప్రతికూల ఆలోచనలు, పనులను వాయిదా వేయడం వంటి అలవాట్లు కూడా వ్యసనాలుగా మారుతున్నాయని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యసన ముక్త్ మహబూబ్‌నగర్, వ్యసన ముక్త్ తెలంగాణ, వ్యసన ముక్త్ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సెన్సస్ వివరాలను
## ఈ నెల 20లోగా అందించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఆగస్టు 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అనంతరం, జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ స్టేజ్-1 విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తదుపరి దశ సెన్సస్ ప్రక్రియలో భాగంగా జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ కోరకు అవసరమైన సమాచారాన్ని శాఖల వారీగా వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో సేకరిస్తున్నట్లు చెప్పారు.31 సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్లు తమ పరిధిలోని వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఈ నెల 20లోగా జిల్లా ప్రణాళిక శాఖకు పంపించాలని ఆదేశించారు. సెన్సస్‌కు సంబంధించిన రికార్డులు, ఫైళ్లను భద్రంగా ఉంచాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ. నర్సింహులు, జిల్లా ప్రణాళిక శాఖ ఇంచార్జి అధికారి బి. నర్సింహులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న జాబ్ మేళా నిర్వహణ ....
## జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి

ఖమ్మం, ఆగస్టు -17: లోకల్ గైడ్:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ू×ज), ఇండస్‌ఇండ్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఖమ్మం కీర్తన గోల్డ్ లోన్స్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 19న(బుధవారం) ఉదయం 10.00 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ అడ్వైజర్ (50) ఉద్యోగాలకు ఎస్సెస్సి, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గల 18-40 మధ్య వయస్సు గలవారు, ఇండస్‌ఇండ్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (20) ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ అర్హత గల 18-30 వయస్సు గల మహిళా అభ్యర్థులు, ఖమ్మం కీర్తన గోల్డ్ లోన్స్ కంపెనీ లో లోన్ ఆఫీసర్, రిలేషన్షిప్ ఆఫీసర్ (25) ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ అర్హత గల 18-30 వయస్సు గల వారు అర్హులని తెలిపారు.ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 95 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 8143420505, 9618890879, 8106790700 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జిల్లాస్థాయిలో ముసాయిదా
## ఓటరు జాబితా విడుదల.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026న ముసాయిదా ఓటరు జాబితాను నేడు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను ప్రతి అర్హత కలిగిన ఓటరు పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు, సవరణలు అవసరమైనా సెప్టెంబర్ 16, 2026లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో 24,12,652 మంది ఓటర్లుఆగస్టు 18, 2026 నాటికి జిల్లాలోని సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మొత్తం 24,12,652 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12,12,381 మంది పురుషులు, 12,00,062 మంది మహిళలు, 209 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

**నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు:**

- 48--ఇబ్రహీంపట్నం: 2,59,317- 49--ఎల్.బి. నగర్: 3,37,919- 50--మహేశ్వరం: 3,39,306- 51--రాజేంద్రనగర్: 3,88,278- 52--శేరిలింగంపల్లి: 4,43,544- 53--చేవెళ్ల: 2,18,274- 83--కల్వకుర్తి: 2,16,890- 84--షాద్‌నగర్: 2,09,124జిల్లాలో అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 4,43,544 మంది ఓటర్లు ఉండగా, ఆ తరువాత రాజేంద్రనగర్‌లో 3,88,278 మంది, మహేశ్వరంలో 3,39,306 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు పరిశీలించుకోవాలిఅర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు లేకుండా పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు సి. నారాయణ రెడ్డి తెలిపారు.ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు కోరుకునే వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు.

## ముసాయిదా ఓటరు జాబితా విడుదల ...
## క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం...

ఖమ్మం, ఆగస్టు-17: లోకల్ గైడ్:సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా, గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందన్నారు. ఇందులో 5,24,894 మంది పురుష, 5,60,973 మంది మహిళా, 60 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,33,004 మంది అంటే 12.24 శాతం ఓటర్లను అనామలీస్ గుర్తించగా, 43,131 మంది అంటే 3.97 శాతం ఓటర్లకు మ్యాపింగ్ కానట్లు గుర్తించినట్లు మొత్తం 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలినోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాలి ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేనట్లయితే బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఐ్చ.అఅ వెబ్‌సైట్ ద్వారా తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు లేనట్లయితే లేదా వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 16, 2026లోగా అభ్యంతరాన్ని సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారమ్-6 ద్వారా సెప్టెంబర్ 16లోగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు.అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.చనిపోయిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు తెలియజేయడానికి ఫారమ్-7, మొబైల్ నంబర్ నవీకరణ, చిరునామా మార్పు, ఓటరు గుర్తింపు కార్డులో వివరాల సవరణలకు ఫారమ్-8 వినియోగించుకోవచ్చని వివరించారు.క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశంఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు.




క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాఎస ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకునేలా సహకరించాలని సూచించారు.ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధులు బి.వేణు గోపాల్, సతీష్ బాబు, ఎం.రమేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఎం డి.తిరుపతి రావు, కె.ప్రకాశం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సిహెచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు, జి.సూర్య నారాయణ, బిఎస్పీ వేల్పుల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన కాంగ్రెస్.. ప్రతిపక్షాలవి మొసలి కన్నీళ్లు

వైరా రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌దే

గోదావరి జలాలతో వైరా రిజర్వాయర్‌కు శాశ్వత నీటి భరోసా -

-- రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు



వైరా, ఆగస్టు 17 (లోకల్ గైడ్ ) : కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలిచే రైతు పక్షపాత పార్టీ అని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల విమర్శలను తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలపై రాజకీయాలు చేయకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు.గత పాలనలో రైతులు సాగునీటి కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఆ రోజులను రైతులు ఇప్పటికీ మర్చిపోలేదని దాసరి దానియేలు అన్నారు. ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కార్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రూ.65 కోట్లతో కాలువలకు ఇరువైపుల సైడ్ వాల్స్ నిర్మించి పూడికతీత పనులు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రూ.45 కోట్లతో కుడి, ఎడమ కాలువల అభివృద్ధి, సుందరీకరణ పనులకు చర్యలు చేపట్టారని వివరించారు. రైతుల కోసం గత పాలకులు ఏం చేశారో ప్రజలు గమనించాలని అన్నారు.గోదావరి జలాలతో వైరాకు నీటి భరోసాకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని దానియేలు తెలిపారు. ముఖ్యంగా గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసి, వైరా రిజర్వాయర్‌ను బ్యాలెన్స్ రిజర్వాయర్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని అనేక ప్రాంతాల్లో నీటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో సాగు, తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతోందన్నారు.కొన్ని రోజుల పాటు నీటి విడుదలను నియంత్రించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, వైరా నియోజకవర్గ రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాంవైరా నియోజకవర్గంలో ఏ ఒక్క రైతుకూ సాగునీటి విషయంలో అన్యాయం జరగదని దాసరి దానియేలు స్పష్టం చేశారు. ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పూర్తి బాధ్యత తీసుకున్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటలు సమృద్ధిగా పండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.గత పాలనలో సాగునీటి కోసం రైతులు ప్రతి సంవత్సరం ఆందోళనలు చేయాల్సి వచ్చేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు లేకుండా ముందస్తు ప్రణాళికతో సాగునీరు అందిస్తున్నామని అన్నారు. రైతుల సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ అంశంగా కాకుండా రైతుల ప్రయోజనాల కోణంలో చూడాలని సూచించారు.వైరా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను, ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రతిపక్ష పార్టీలకు లేదని దాసరి దానియేలు అన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా జనరల్ సెక్రెటరీ, మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికి రత్నం, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), సర్పంచులు మేదూరి రామారావు, పడకమళ్ళ నాగార్జున, కారుమంచి యేసు, వెంకటేశ్వరరావు, మంచాల జయరాజు, షేక్ సైదా, అహ్మద్ పాషా, జి. రామకృష్ణ, శీలం మాధవరెడ్డి, కే. దావీదు, నరసింహారావు, ఎం. వెంకట సాయి, కే. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 52 ఫిర్యాదులు, అందాయి.ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన అంశాలను స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారికి 'జస్విక శ్రీ' అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం,ఆగస్టు,17: లోకల్ గైడ్: ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది.ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు.ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారికి మున్సిపల్ కమిషనర్ గారు పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్విక శ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్యకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 80 ఫిర్యాదులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 17 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల,ను వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 17: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదు లు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణి అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాల న్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటిక ప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అత్యవసర సమ యంలో జాతీయ టోల్‌ఫ్రీ నంబర్ 112 సద్వినియో గం చేసుకోవాలి: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు




నారాయణపేట ఆగస్టు 17: అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు పోలీసుల సహా యం త్వరితగతిన అందిం చేందుకు 112 జాతీయ టోల్‌ఫ్రీ నంబర్‌పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యవసర పోలీస్ సహా యం కోసం గతంలో ఉప యోగించే డయల్ 100కు బదులుగా 112 జాతీయ టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా అత్యవసర సేవల కోసం 112 నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు.ప్రమాదాలు, నేర సంఘటనలు, మహిళలు లేదా బాలికల భద్రతకు సంబంధించిన అత్యవసర పరిస్థితులు, ప్రజల ప్రాణా లు లేదా ఆస్తులకు ముప్పు ఉన్న సందర్భాల్లో వెంటనే 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.112కు కాల్ చేసినప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, పరిస్థితి, అవసరమైన సహాయం వంటి వివరాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. సమాచారం అందిన వెంట నే సంబంధిత పోలీస్ సిబ్బందికి సమాచారం చేరి, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత 112 నంబర్‌పై అవగాహన కలిగి ఉండా లని, తమ కుటుంబ సభ్యు లు, స్నేహితులు చుట్టుపక్క ల ప్రజలకు కూడా ఈ అత్య వసర సేవ గురించి తెలియ జేయాలని ఎస్ఐ సూచిం చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థు లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్‌పై వెంటనే హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలి

కలెక్టరేట్ ఎదుట టీఆర్ఎస్ భారీ ధర్నా -- దాసరి మనోహర్‌రెడ్డి




పెద్దపల్లి, ఆగస్టు 17: (లోకల్ గైడ్ )పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై నెలకొన్న సందిగ్ధతను వెంటనే తొలగించాలని, హైకోర్టులో ప్రభుత్వం తక్షణమే కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం ఆర్థికంగా భారంగా మారకుండా వారికి అండగా నిలిచే ఉద్దేశంతో గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేసిందన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పథకాల అమలుపై స్పష్టత లేకపోవడం వల్ల అర్హులైన పేద కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని అన్నారు.హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి కౌంటర్ దాఖలు చేయాలని, పథకాల కొనసాగింపుపై తన వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమానికి సంబంధించిన అంశాలను న్యాయపరమైన కారణాలతో పెండింగ్‌లో ఉంచకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు."పేదింటి ఆడబిడ్డ పెళ్లి కుటుంబానికి ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో అమలైన పథకాలపై ప్రభుత్వం మౌనం వీడాలి. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే టీఆర్ఎస్ ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.ధర్నా అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి, హైకోర్టులో వెంటనే కౌంటర్ దాఖలు చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. "పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా ఇచ్చే పథకాలపై ప్రభుత్వం మౌనం ఎందుకు వహిస్తోంది?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు పిలుపు

### హక్కుల సాధన కోసం ఆగస్టు 18, 19న రాష్ట్రవ్యాప్త సమ్మె

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి..

పర్మినెంట్ చేయాలి: సీఐటీయూ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 18, 19 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులంతా పాల్గొనాలని సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సింగరేణి మండల ఎంపీఓకు గ్రామపంచాయతీ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీలో చేర్చి, కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా వేతనాలు సకాలంలో జమ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయడానికి కార్మికులంతా ఐక్యంగా పాల్గొనాలని నరేంద్ర కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మండల కార్యదర్శి ఎస్. నాగేశ్వరరావు, బోళ్ల కొమరయ్య, పాలిక తిరపయ్య, యాదగిరి, ఉపేందర్, అచ్చయ్య, ఆధర్ల శ్రీను, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 17 : ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ చాంబర్ లో సోమవారం ఆయన కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను గుర్తించి, విద్యార్థులు సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా తాగునీరు, టాయిలెట్స్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, నూటికి నూరు శాతం పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విషయమై ఉన్నతాధికారులను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారు. అయితే పనులను పూర్తి చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని హితవు పలికారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం వీబీజీరాంజీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని, నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంలను వేగవంతంగా కుట్టించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్న బడులలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బోధకులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా కృషి చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మంది నుండి ఏమేరకు బకాయిలు రాబట్టగలిగారు, ఇంకా ఎంత మంది సీ.ఎం.ఆర్ కు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు సముఖంగా ఉన్నారు తదితర వివరాలను ఆరా తీశారు. బకాయిలు చెల్లించని మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా రోజువారీగా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ ఇంటింటి చెత్తను వెంటదివెంట తరలించేందుకు వీలుగా డంపింగ్ యార్డ్ మల్టిపుల్ పాయింట్స్ ను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీ.ఈ.ఓ పి.అశోక్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బేస్‌లైన్ డేటా కీలకం జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 17:గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిలో సమగ్ర బేస్‌లైన్ డేటా సేకర ణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు, పారి శుద్ధ్యం, రవాణా, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేం దుకు ఈ డేటా కీలక ఆధా రంగా ఉంటుందని ఆమె తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి హాల్ లో జరిగిన డీసీహెచ్‌బీ - జనగణన - 2027 సమావేశంలో జిల్లా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం జరుగుతున్న భారత జనాభా లెక్కలు 2027 (16వ జనగణన) లో భాగంగా, మునుపటి కంటే భిన్నంగా ఈసారి సరికొత్త డిజిటల్ పద్ధతుల్లో డీ సీ హెచ్ బీ డేటా సేకరణ ప్రక్రియ సాగుతోందనీ, జిల్లాకు విడివిడిగా డీ సీ హెచ్ బీ నివేదికను నిరం తరాయంగా ప్రచురిస్తు న్నారని, ఇది క్షేత్రస్థాయి (గ్రామ, పట్టణ) ప్రణాళిక లు, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ప్రధాన వనరుగా ఉపయోగప డుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ ఫంక్షనరీలకు డేటా సేకరణ విధానంపై ఇప్పటికే శిక్షణ అందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన సుమారు 400 అంశాలు, మున్సిపా లిటీలకు సుమారు 420 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత శాఖల నుంచి సేకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.విద్యకు సంబంధించిన పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా సంస్థలు, వాటి నిర్వహణ విధానం, దూరం తదితర వివరాలను నమో దు చేయాలని సూచించా రు. అదే విధంగా వైద్య రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్య సిబ్బం ది, పడకల సంఖ్య, పారా మెడికల్ సిబ్బంది, మెడికల్ షాపులు తదితర వివరాల ను సేకరించాలన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, పోస్టల్, మొబైల్ నెట్‌వర్క్, విద్యుత్, బ్యాంకింగ్, భూముల వినియోగం, సాగునీరు, వ్యవసాయం, పశుసంవ ర్ధక, పరిశ్రమలు తదితర అన్ని రంగాలకు సంబంధిం చిన సమాచారాన్ని సమగ్రం గా నమోదు చేయాలని సూచించారు.ప్రతి డేటాను క్షుణ్ణంగా పరిశీలించాలని, డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించా లని తెలిపారు.పంచాయతీ స్థాయిలో సేకరించిన సమా చారాన్ని మండల, జిల్లా స్థాయిలో సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తప్పనిసరిగా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో సంబంధిత శాఖల ఫీల్డ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యా యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, వ్యవసాయ, వైద్య, రవాణా తదితర శాఖల అధికారులు సమన్వయంతో సమావేశా లు నిర్వహించి సమాచారా న్ని నిర్ధారించుకోవాలని సూచించారు.15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలిడేటా సేకరణ, పరిశీలన, అవసరమైన సవరణల ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. వచ్చే వారంలో మండల, జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన డేటా సేకర ణ ఎంతవరకు పూర్తయిం ది, సంబంధిత అధికారులు ధ్రువీకరించారా లేదా అనే అంశాలను పరిశీలించను న్నట్లు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకతగా ఉన్న పర్యాటక ప్రాంతాలు, చేనేత, స్థానిక ఉత్పత్తులు, ప్రత్యేక వృత్తులు, ఇతర అభివృద్ధి అవకాశాలను కూడా డేటాలో నమోదు చేయాలని సూచించారు.భవిష్యత్‌లో 20 నుంచి 30 సంవత్సరాల వరకు అభివృద్ధి ప్రణాళికలకు ఈ బేస్‌లైన్ డేటా ఉపయోగ పడే అవకాశం ఉన్నందున ప్రతి అధికారి ఈ కార్యక్ర మాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాల ని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి నాణ్యమైన, ఖచ్చితమైన డేటాను అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమర్రి రాంరెడ్డి



# ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

కనీస వేతనం రూ.30 వేల నుండి 41000 పెంచాలి -- కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి




పెద్దపల్లి, ఆగస్టు 17: (లోకల్ గైడ్ )కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కులను కాపాడాలని, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుత ధరల పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాన్ని నెలకు రూ.30,000లకు పెంచాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేస్తున్న పనికి శాశ్వత ఉద్యోగులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని కోరారు. కార్మికుల భవిష్యత్ భద్రతకు కీలకమైన ఈపీఎఫ్ విషయంలో వేతన పరిమితిని ప్రస్తుత రూ.15,000 నుంచి రూ.30,000లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని నాయకులు కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నాలో బీఎంఎస్ నాయకులు, కార్మికులు, వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వేటగాళ్లపై ఉక్కుపాదం మోపాలి

విద్యుత్ ఉచ్చులతో ప్రాణాలు బలిగొంటున్న వేటగాళ్లను కఠినంగా శిక్షించాలి

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : అడవి జంతువులను అక్రమంగా వేటాడేందుకు




విద్యుత్ తీగలతో ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న వేటగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ఉచ్చులకు జంతువులతో పాటు అటవీశాఖ అధికారులు, సాధారణ ప్రజలు సైతం ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ కుమారుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ నాయక్ విధి నిర్వహణలో భాగంగా అడవిలో పర్యటిస్తుండగా అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నవీన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, పీఏసీఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు మాట్లాడుతూ అక్రమ వేటగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అడవి జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలను అమర్చడం అత్యంత ప్రమాదకరమైన చర్య అని, ఇలాంటి ఉచ్చులు అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రాణాలకు సైతం ముప్పుగా మారుతున్నాయని అన్నారు. నవీన్ నాయక్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.“ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అక్రమ వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరంగా శిక్షించాలి” అని వారు డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులను గుర్తించి తొలగించడంతో పాటు, వేటగాళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు.నవీన్ నాయక్ కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కష్టకాలంలో వెన్నుదన్నుగా నిలుస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, రావూరి శ్రీనివాస్, ఏపూరి మల్లికార్జున్, దేగల ఉపేందర్, లక్ష్మణ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం
# కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కుర్సం ఎర్రయ్య




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని కెనరా బ్యాంక్ విశ్రాంత మేనేజర్ కుర్సం ఎర్రయ్య అన్నారు. చర్లలోని ఆయిల్ బంక్ ఏరియాకు చెందిన విశ్రాంత విలేజ్ డెవలప్‌మెంట్ అధికారి, కీర్తిశేషులు సోయం భద్రయ్య జ్ఞాపకార్థం ఆయన మనుమడు, ఖమ్మంలోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కుర్సం రవితేజ కొమరం భీం విద్యార్థి నిలయానికి క్వింటా బియ్యాన్ని, విద్యార్థులకు ఒకపూట భోజనాన్ని వితరణగా అందించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కుర్సం ఎర్రయ్య మాట్లాడుతూ.. ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి కోసం వసతిగృహాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మారుమూల అటవీ ప్రాంత గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థులకు వసతి, విద్యా సౌకర్యాలు కల్పిస్తూ వారిని అన్ని రంగాల్లో ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు నిలయ కమిటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. విద్యార్థుల్లో కనిపిస్తున్న క్రమశిక్షణతో పాటు సంస్కృత శ్లోకాలు పాడుతున్న తీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. నిలయ కమిటీ సభ్యులు విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి వారి అభివృద్ధికి కృషి చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. “మనిషి తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు. పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు” అని ఎర్రయ్య అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి తమ తల్లిదండ్రులతో పాటు విద్యార్థి నిలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వితరణ అందించిన కుర్సం రవితేజను నిలయ కమిటీ సభ్యులు అభినందించారు. విద్యార్థుల అవసరాలకు తమ వంతు సహకారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ రిటైర్డ్ అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి భద్రయ్య కుటుంబ సభ్యులు తెల్లం రమణయ్య, చింత మంగారావు, సోడి సుబ్బారావు, సీనియర్ జర్నలిస్ట్ గడ్డం మణికుమార్, కొమరం భీం, శబరి నిలయ ప్రముఖులు సంతోష్, వరలక్ష్మి, తోలెం రామకృష్ణ, కూడం ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

కొత్తూర్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన

మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి

ఇంటి ఆడపడుచుకు సారె అందజేసిన జాండగూడెం సుదర్శన్ గౌడ్



కొత్తూర్ ఆగస్టు 17 (లోకల్ గ్రైడ్)ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్,మాజీ షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్,కడెంపల్లి బాబు, పాశం కృష్ణ,తుప్పర బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు -బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



పెద్దపల్లి ,ఆగస్టు 17:(లోకల్ గైడ్ ) పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట 19వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కుక్క శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ..19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ (మార్కెట్) తన యూత్ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు.చేరికల సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, పేర్క సాగర్, మెహరాజ్, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్ పాషా, నవీద్ హజార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ ఎమ్మార్వో నాగయ్యకు ఘన సన్మానం

సన్మానించిన లింగారెడ్డిగూడెం సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్

(





లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఇటీవల ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న ఫరూక్‌నగర్ మండల ఎమ్మార్వో నాగయ్యను లింగారెడ్డిగూడ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మార్వో నాగయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మార్వో నాగయ్యకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం లభించడం గర్వకారణమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు చేస్తున్న కృషిని అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మార్వో నాగయ్యను సన్మానించడం సంతోషంగా ఉందని సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, వీరేష్ గౌడ్, ఖదీర్‌తో పాటు గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని ఎమ్మార్వో నాగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టాల్లో ఉన్న కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

నవీన్ కుటుంబాన్ని పరామర్శించి కన్నీటి పర్యంతమైన బానోత్ మనీషా లక్ష్మీ మదన్‌లాల్

సింగరేణి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తామని, ఆపదలో ఉన్న వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మీ మదన్‌లాల్ అన్నారు. సోమవారం సింగరేణి మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.ముందుగా గాంధీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు మనవడి ఆరునెలల వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి చిన్నారి ఆరోగ్యం, భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఉపసర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు అన్న శ్రీనివాస్ రావుకు ఇటీవల కాలు శస్త్రచికిత్స జరగడంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.నవీన్ కుటుంబానికి పరామర్శ.. కన్నీటి పర్యంతం అనంతరం మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. దేవుల నాయక్ కుమారుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నవీన్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మనీషా లక్ష్మీ మదన్‌లాల్ మాట్లాడుతూ “కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన నవీన్‌ను కోల్పోవడం అత్యంత బాధాకరం. కన్న కొడుకును కోల్పోయిన కుటుంబం పడుతున్న వేదనను మాటల్లో చెప్పలేం. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి మేము అండగా ఉంటాం” అని అన్నారునవీన్ మృతికి కారణమైన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులెవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో అటవీశాఖ అధికారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, “నవీన్ కుటుంబం ఒంటరిగా లేదని, వారి వెంట బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని” ఆమె భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో మాజీ జడ్పీటీసీ జగన్, సీనియర్ నాయకులు రవీందర్, వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, పేర్ని వెంకటేశ్వర్లు, అడపా పుల్లారావు, అడ్డగోడ ఐలయ్య, కృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, యువజన నాయకులు జడల కళ్యాణ్, రాజేష్, హరీష్, వెంకటేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, సీఎంఆర్ బకాయిలపై కఠిన చర్యలు.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

38 మంది రైస్ మిల్లర్ల వద్ద రూ.238 కోట్ల మేర బకాయిలులి

7 క్రిమినల్ కేసులు నమోదు, ఒకరిపై పీడీ యాక్ట్ అమలు.. 31 మిల్లుల్లో పంచనామా కొనసాగింపు



పెద్దపల్లి, ఆగస్టు-17:(లోకల్ గైడ్ )ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని, నిబంధనల ప్రకారం సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి లి38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ.238 కోట్ల మేర బకాయిలులి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, తరలింపు, లెక్కల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, రికార్డులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విషయంలో లి7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కేసు కింద చర్యలు తీసుకున్నట్లులి తెలిపారు. మరో లి31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ కొనసాగుతోందనిలి వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి అని, కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లింగ్ చేసి, నిర్ణీత సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పగించిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు.సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మీ ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీలో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించినట్లులి కలెక్టర్ తెలిపారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం లి7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గాలి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, 25 శాతం పెనాల్టీతో కలిపి లిరూ.24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తంలి ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత మిల్లర్ ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా లెక్కించకపోవడం, సీఎంఆర్‌ను అందించకపోవడం వంటి అంశాలపై టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు.కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బకాయిల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా లితనిఖీలు, పంచనామాలు, రికార్డుల పరిశీలన నిరంతరం కొనసాగించాలనిలి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్‌ను సకాలంలో అందించడంతో పాటు, బకాయిలను పూర్తిగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై లిక్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ తదితర చట్టపరమైన చర్యలులి తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# మాదారంలో ఘనంగా బంజారా తీజ్ పండుగ వేడుకలు

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ ఉత్సవం..

ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, గ్రామ పెద్దలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : మాదారం గ్రామంలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన బంజారా తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య నాయకులు శ్యామ్‌లాల్, మూడు ప్రదీప్, బర్మావత్ కోటి, వార్డు నంబర్ నర్సింగ్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.బంజారా సమాజంలో తీజ్ పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉంది. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ముఖ్యమైన పండుగగా తీజ్‌ను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ముఖ్యంగా మహిళలు, యువతులు తీజ్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ పాటలు, నృత్యాలతో పండుగకు ప్రత్యేక శోభను తీసుకొస్తారు.తీజ్ పండుగ సందర్భంగా బంజారా మహిళలు ప్రత్యేకంగా తీజ్ మొక్కలను పెంచి, వాటిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తోంది. కుటుంబాల్లో సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, అందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు కలగాలని కోరుకుంటూ పండుగను జరుపుకుంటారు. ప్రకృతి, వ్యవసాయం, కుటుంబ సౌభాగ్యంతో ముడిపడి ఉన్న ఈ పండుగ బంజారా జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది.తీజ్ పండుగ కేవలం ఆచార వ్యవహారాలకు మాత్రమే పరిమితం కాకుండా బంజారా సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకచోట చేరి సంప్రదాయాలను పాటిస్తూ పండుగను జరుపుకోవడం ద్వారా పరస్పర స్నేహభావం, ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో ఆధునికత పెరుగుతున్నప్పటికీ బంజారా సంస్కృతి, సంప్రదాయాలను మరువకుండా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తీజ్ వంటి పండుగలు యువతకు తమ మూలాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.వేడుకల్లో గ్రామస్తులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు, యువతుల సంప్రదాయ నృత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నారులు, యువత, పెద్దలు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు.తీజ్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ పెద్దలు, యువత, మహిళలు, నిర్వాహకులను నాయకులు అభినందించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి - సంయుక్త కిసాన్ మోర్చా



అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 17( కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతు, కార్మిక, ప్రజలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారికి మెమోరాండం సమర్పించారు.అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాలతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు దేశంలోని రైతులు మరియు శ్రామిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర వ్యవసాయ, ఆర్థిక, సామాజిక సంక్షోభానికి కారణమవుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ల చార్టర్‌తో కూడిన ఈ మెమోరాండం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ కె ఎం నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మీనారాయణ, సుంకిపాక ధర్మ, గోకినపల్లి ప్రభాకర్, మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటం సందర్భంగా 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణ మరియు రైతులపై కేసుల ఉపసంహరణపై ఇచ్చిన లిఖితపూర్వక హామీని అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీ సరిహద్దుల్లో 385 రోజుల పాటు కొనసాగిన నిరంతర భారీ మహా పడావ్ పోరాటం రేయింబవళ్లు శాంతియుతంగా జరిగిందని, ఆ ఉద్యమంలో 736 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అమరవీరుల ప్రాణత్యాగం నేపథ్యంలో 2020 నవంబర్ నుండి అన్ని పంటలకు సేకరణతో కూడిన చట్టబద్ధమైన సి2 ప్లస్ 50 శాతం ఎంఎస్పి, గ్రామీణ రుణభారాన్ని అంతం చేసేందుకు సమగ్ర రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవడం అనే ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఎస్ కె ఎం పోరాటం కొనసాగుతుందన్నారు.స్వాతంత్ర్యానంతరం జరిగిన అతి పెద్ద ప్రజా పోరాటమైన ఈ రైతు పోరాటం 2021 నవంబర్ 19న 3 వ్యవసాయ చట్టాల రద్దును సాధించిందని, 2021 డిసెంబర్ 9 నాటి లిఖితపూర్వక హామీతో డిసెంబర్ 11న పోరాటాన్ని విరమించామని, అయితే గత ఐదేళ్లలో ఎన్డీఏ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ఏ హామీలను అమలు చేయలేదని విమర్శించారు.శ్రామిక ప్రజలపై పెరుగుతున్న కార్పొరేట్ దాడిని ఉదహరిస్తూ గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన గిట్టుబాటు ధర సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాకు చట్టబద్ధమైన హామీ వాగ్దానాన్ని నిరాకరించారని, పేద మరియు మధ్యతరగతి రైతులకు, కౌలు రైతులకు మరియు వ్యవసాయ కూలీలకు సంపూర్ణ కేంద్ర రుణమాఫీని నిరాకరిస్తూ రూ. 16 లక్షల కోట్ల కార్పొరేట్ బకాయిలను మాత్రం రద్దు చేశారని ఆరోపించారు.2026 ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం భారతదేశంలో అత్యంత సంపన్నులైన 1 శాతం మంది 40 శాతం సంపదను కలిగి ఉండగా, పై స్థాయిలోని 10 శాతం మంది జాతీయ ఆదాయంలో 60 శాతం సంపాదిస్తున్నారని, అట్టడుగు 50 శాతం మంది జాతీయ ఆదాయంలో కేవలం 15 శాతం ఆదాయంతో జీవనం కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, పందూరి వీరబాబు, చిరంజీవి, కురసం ముత్యాలరావు, చెన్నారావు, కేశవరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, సోయం నాగేశ్వరావు, సోయం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వకండి -- మోసపోవద్దు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం ప్రతినిధి: బుగ్గ సుధీర్ కుమార్, ఆగస్టు 17 గ్రామంలోని అర్హులైన ప్రజలకు ముఖ్యమైన విజ్ఞప్తివృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల , గీత కార్మికుల , గీత కార్మికుల , బీడీ కార్మికుల పింఛన్ మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర ప్రభుత్వ పథకాలు,సామాజిక భద్రతా పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులను ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు గుర్తిస్తారు.కాబట్టి పింఛన్ ఇప్పిస్తామని, పింఛన్ మంజూరు చేయిస్తామని, జాబితాలో పేరు చేర్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు అడిగినా లేదా డబ్బులు డిమాండ్ చేసినా ఇవ్వకండి. డబ్బులు ఇచ్చి మోసపోవద్దు.ప్రభుత్వ పింఛన్ అనేది అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందే సంక్షేమ పథకం. పింఛన్ కోసం మధ్యవర్తులకు లేదా వ్యక్తులకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రజలు గుర్తుంచుకోవాలి.ఎవరైనా పింఛన్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసినట్లు మీకు తెలిసినా, అలాంటి విషయం మీ దృష్టికి వచ్చినా, దయచేసి మా దృష్టికి తీసుకురాగలరు. అవసరమైన విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాము. గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు మరియు ఇతర వివిధ రకాలైన పెన్షన్ లకు అర్హులైన ప్రజలు ఎటువంటి మోసానికి గురికాకుండా ప్రజా అవగాహన తో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రభుత్వ పింఛన్ కోసం డబ్బులు ఇవ్వకండి -- అప్రమత్తంగా ఉండండి -- మోసపోవద్దు అని కొత్తపల్లి 8వ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకుడు నడిగోటి నరేష్ మండల ప్రజలకు గ్రామ ప్రజలకు సూచించారు ..

## ఆడబిడ్డలకు మేనమామల కేసీఆర్... మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు....



అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 17: కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు నేడు దమ్మపేట ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. డిమాండ్లతో కూడిన మెమోరాండంను డిప్యూటీ తహశీల్దార్ గారికి అందజేశారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావుమాట్లాడుతూ దోచుకోవడం దోచుకోవడమే పనిగా ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. కోట్లాది సాధించుకున్న రాష్ట్రంలో ఈ ఆడబిడ్డ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ఒక మేనమామలా కెసిఆర్ గారు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమందికి ఆర్థికంగాసహాయపడ్డారని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు, నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి, నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేశారని అన్నారు.గ్రామాల్లో ఆడబిడ్డలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తుంటే ఏం చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, తులం బంగారం భారం నుంచి తప్పించుకోవడం కోసమే ఈ పథకాన్ని నిలిపివేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు, హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు, ఎలా అమలు చేస్తుందో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసుబాబు, నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు రావుల శ్రీనివాసరావు, మండల



నాయకులు తుమ్మల లక్ష్మనరావు, మాజీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీలు దేవరలపల్లి అజయ్ కుమార్, జలగం వాసు, చీకటి రామయ్య, గుత్తి శ్రీను, అబ్దుల్ జిన్నా, సర్పంచ్లు యాట్ల రాందాస్, కొమరం సుశీల, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డ్ మెంబర్లు దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాలలక్ష్మీనారాయణ, తోలేం మల్లేశ్వరరావు, సున్నం కృష్ణ, వేలుగోటి మహేష్, కాసిని శ్రీను, మద్దెల పుల్లారావు, అడపా వెంకట నరసయ్య నాయుడు, పాశం ప్రసాద్, వల్లేపు నాగేశ్వరరావు, గుడిపూడి రవి, గొర్రెపాటి వెంకటేశ్వరరావు, కవులూరి నాగయ్య, గుమ్మడపు విష్ణు, కోర్స వెంకటేష్, వాసం పండు, కవులూరి ఏసు, కందుకూరి రాంబాబు, గణేష్, అశోక్, పాశ్యం శరన్, మచ్చల ముత్యాలు, నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగపంచమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించిన భక్తులు



నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో భక్తులు నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణంలోని నాగుల సందిలో ఉన్న నాగమయ్య పుట్ట వద్ద, గాజులపల్లె గ్రామంలోని నాగదేవతల ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు. వంశపారంపర్య సంప్రదాయాలను అనుసరిస్తూ పలువురు తమ ఇళ్లలో నాగదేవతను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. నాగపంచమి రోజున నాగపుట్టను పూజించడం, మట్టితో తయారు చేసిన నాగప్రతిమలకు పంచోపచార పూజలు చేయడం శ్రేష్ఠమని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయని పండితులు తెలిపారు. పంచాంగ గణన ప్రకారం పంచమి తిథి, చిత్రా నక్షత్రం, శుభయోగం, బాలవ కరణం, కన్యారాశిలో చంద్రుని సంచారం వంటి అంశాల మధ్య నాగపంచమి పర్వదినం వచ్చిందని తెలిపారు. నాగదోషం, రాహు--కేతువుల ప్రతికూల ప్రభావాలు, గ్రహణ దోషాలు ఉన్నవారు ఈ రోజున నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం శుభప్రదంగా భావిస్తారని పేర్కొన్నారు. నాగపూజతో కుటుంబంలో శాంతి, మానసిక ప్రశాంతత కలుగుతాయని, వివిధ సమస్యలు, భయాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. సూర్యుని రాశి మార్పు, అగస్త్య నక్షత్రోదయం వంటి ఖగోళ పరిణామాలు కూడా ఈ పర్వదినానికి ప్రత్యేకతను కలిగించాయని పండితులు వివరించారు. నాగపంచమి సందర్భంగా ఆలయాలు, నాగపుట్టల వద్ద ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నాగదేవతకు నైవేద్యాలు సమర్పించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు రాజ్యాంగ హక్కు కల్పించాలి

### మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 17:పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడపిల్లల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు రాజ్యాంగబద్ధమైన హక్కు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సండ్ర వెంకట వీరయ్య కల్లూరు లో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ పథకాలు ఎంతోమంది కుటుంబాలకు ఊరట కలిగించాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా సంక్షేమ పథకాలపై అనిశ్చితి లేకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ సహాయం అందేలా చట్టబద్ధమైన, శాశ్వత హక్కుగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాలని, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి పారదర్శకంగా ప్రయోజనం అందించాలని సండ్ర వెంకట వీరయ్య కోరారు."పేదింటి ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ప్రభుత్వ పథకాలు కాకుండా పేద కుటుంబాలకు భరోసాగా నిలిచే హక్కుగా మారాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను వెంటనే పునఃప్రారంభించాలి - సిపిఎం డిమాండ్



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 17సత్తుపల్లి మండలంలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను వెంటనే పునఃప్రారంభించాలని సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి మండల స్థాయి ప్రజావాణిలో అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 2023లో సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, గంగారం, కిష్టారం, రామ గోవిందపురం, తుమ్మూరు, నారాయణపురం, పాకలగూడెం, బేతుపల్లి, రేజర్ల, కాకర్లపల్లి, బుగ్గపాడు గ్రామాలలో ఎస్సి, ఎస్టి కమ్యూనిటీ హాళ్ల కోసం సత్తుపల్లి మండలానికి రూ. 2.75 కోట్లు కేటాయించారని తెలిపారు. ఒక్కొక్క కమ్యూనిటీ హాల్ కు రూ.25 లక్షలు మంజూరు అయినాయని అన్నారు.లైబ్రరీ, రీడింగ్ రూములతో కూడిన ఈ భవనాల నిర్మాణాలను కాంట్రాక్టర్లు సగంలోనే వదిలివేయడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో విచారణ చేయించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కువ్వారపు లక్ష్మణరావు, తడికమళ్ళ రామకృష్ణ, అయినంపూడి సనందరావు, ఫరీదా, ఆంగోతి చిట్టెమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు




శ్రీకాళహస్తి నియోజకవర్గం, :సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నేడు గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సాగాయి. స్వతంత్ర సమర యోధుడు సర్దార్ అనే బిరుదు పొందిన రెండవ వ్యక్తి మన సర్దార్ గౌతు లచ్చన్న అని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని శ్రీకాళహస్తిలోని బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పాలు, పెరుగు తో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గౌడ్ సంఘం నాయకులు పండ్లు, స్వీట్ లు అందరికి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మోహన్ గౌడ్, తిరుక్కాల ఆనంద్ గౌడ్, ముద్దా రాధాకృష్ణ గౌడ్, తిరుకాభత్తిని బత్తయ్య గౌడ్ ,అంజూరు ఈశ్వరయ్య గౌడ్, కళాత్తురు రవి గౌడ్, జడపల్లి మునిశేఖర్ గౌడ్, అప్పలాల గణేష్ గౌడ్, వన్నెటి సెల్వ గౌడ్, అనేం చక్రి గౌడ్, బంగారప్ప గౌడ్, రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 24న ఛలో కలెక్టరేట్- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం




శ్రీకాళహస్తి నియోజకవర్గం, (17.08.2026):సామాజిక శంఖారావంలో వెలుగు చూసిన దళిత సమస్యల పరిష్కారానికై ఈనెల 24న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య వెల్లడించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సామాజిక శంఖారావంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జూలై 15వ తేదీ నుంచి నియోజకవర్గంలో సామాజిక శంకరావం కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సమస్యలను సచివాలయం స్థాయి నుంచి ఆర్డీవో వరకు తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ళు దాటినా దళితవాడల్లో ఇంకా సామాజిక అంతరాలు, అస్పృశ్యతలు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాయని వాపోయారు. కొన్ని గ్రామాల్లో దళితులకు ఇప్పటికీ ఆలయ ప్రవేశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారింకా అంటరానివారుగానే పరిగణించబడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దళితవాడలు కనీస మౌలిక వసతులకు నోచుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులకు శ్మశానాలు లేక కాలువ గట్లపై అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. దళితవాడల్లో అంటరానితనం, కుల వివక్ష, మౌలిక వసతుల లేమిపై కమిటీలు వేశామనీ, ఛలో కలెక్టరేట్ కు దళితులు పెద్ద ఎత్తున హాజరై ఆందోళనలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కేవీపీఎస్ నాయకులు వెంకటేష్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటనష్ట పరిహారం, పంటల బీమా అందించాలి

### ఆర్డీవోకు కాంగ్రెస్ పార్టీ వినతి





ఆగస్టు 17 వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారని, ఇప్పటికే సాగు చేసిన పంటలు సైతం ఎండిపోతున్న నేపథ్యంలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పంటనష్ట పరిహారం, పంటల బీమా అందించాలని కోరింది.ఈ మేరకు సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబుకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రైతుల తరఫున వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. పంటలు సాగు చేసేందుకు రైతులు ఇంట్లోని బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని, అయితే వర్షాభావంతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల నుంచి పంటల బీమా ప్రీమియం వసూలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు నష్టపోయినప్పుడు 100 శాతం పంటల బీమా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి రైతుకుఎకరాకు రూ.25 వేల పంటనష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోయిందని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పనులను యథావిధిగా కొనసాగించి రైతు కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి పనులు కల్పించాలని కోరారు. తద్వారా కరువు పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి జనం.. పరిష్కారానికి ఎదురుచూపులు




### దరఖాస్తులు స్వీకరణకే పరిమితం కాకుండా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

మంథని, ఆగస్టు 17మంథని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తొలిరోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీజారెడ్డి, తహసీల్దార్ ఆరిఫోద్దీన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో పలువురు ప్రజలు ప్రజావాణిని ఆశ్రయించారు. అయితే గతంలో ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేసినా నెలల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. దరఖాస్తులు స్వీకరించడం, సంబంధిత అధికారులకు పంపించడం వరకే ప్రక్రియ పరిమితమవుతోందని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదులపై చర్యలు ఎక్కడ?

ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను పరిశీలించాల్సిన అధికారులు, సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఒక్కో సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ఫిర్యాదుదారులకు తెలియజేసే విధానం ఉండాలని అంటున్నారు.

### పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

ఇప్పటికే ప్రజావాణిలో అందిన పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటిపై తీసుకున్న చర్యలను సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణి కార్యక్రమం కేవలం దరఖాస్తుల స్వీకరణకు పరిమితం కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదు చేసిన తర్వాత పరిష్కారం లభించినప్పుడే ప్రజావాణిపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని పేర్కొంటున్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## గోపాల్‌పూర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శ్రీకారం
## రూ.25 లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం



మంథని, ఆగస్టు 17 మంథని మండలం గోపాల్‌పూర్ గ్రామంలోని ఐదో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. రూ.25 లక్షల నిధులు మంజూరు కావడంతో వార్డు సభ్యుడు కొప్పుల రాఘవ పటేల్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు నిధులు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణంతో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడ రాజయ్య, ఉపసర్పంచ్ దాసరి రమాదేవి, వార్డు సభ్యులు సుంకరి రవి, జంగం సుమన్, పద్మ, సరిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల భూమయ్య, చంద్రు, రాజమల్లు, రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలో పరిష్కరానికే మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహణ



ఇబ్రహీంపట్నం ఆగస్టు 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వివరాలు ఇలాఉన్నాయి ఎంపిడివో కార్యాలయం లో మండల స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల పరిష్కరానికి ప్రజావాణి కార్యక్రమం ఈరోజు ఉదయం 10.00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడివో)కార్యాలయం ఇబ్రహీంపట్నం నందు నిర్వహించబడింది ప్రజల నుండి 10.00 గం నుండి 1.00వరకు వినతులులను స్వీకరించడం జరిగింది ఇట్టి వినతులు రెవెన్యూ డిపార్ట్మెంట్ కి 7 మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ కి 2 విబిజిఆర్ఎఎంజి కి 1చొప్పున వచ్చాయి వాటిని సంబంధిత శాఖలకు పంపడం జరిగింది వాటి పరిష్కరానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపిడివో సిహెచ్ గణేష్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్ ఎంపిఓ రామకృష్ణ రాజు ఎంఈఓ మధు వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మరియు మండల స్థాయిలో గల వివిధ 23 శాఖల అధికారులు పాల్గొన్నారు

## మండల స్థాయిలో ప్రజావాణి కా ర్యక్రమాలకు శ్రీకారం.

--నారాయణపేట ఎం.పీ.డీ.వో కా ర్యాలయంలో

ప్రజావాణిని ప్రారం భించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక...



నారాయణపేట జిల్లా ప్రతినిధి1 7 )నారాయణపేట జిల్లా లో మండ ల స్థాయి ప్రజావాణి కార్యక్రమా లు సోమవారం నుంచి ప్రారంభ మయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా అ న్ని మండలాల్లోని ఎంపీడీవో కా ర్యాలయాల్లో ప్రజావాణి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు.అం దులో భాగంగా నారాయణపేట ఎం పీ డీ



వో కార్యాలయంలో ఏ ర్పాటుచేసిన మండల స్థాయి ప్ర జావాణి కార్యక్రమాన్ని సోమవా రం జిల్లా కలెక్టర్ ప్రియాంక లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రజల నుంచి వివిధ సమ స్యలు,వినతులను స్వీకరించి,వా టిని పరిశీలించి సత్వర పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని అ ధికారులను కలెక్టర్ ఆదేశించారు ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా మండల స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాన్నిసమర్థవంతం గా నిర్వహించాలనిసూచించారు అనంతరం ఎం పీ డీ వో కార్యాల యంలో కొత్త పింఛన్లకు వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూ టర్ ఆపరేటర్ ను అడిగితెలుసు కున్నారు.కార్యాలయ కార్య కలా పాలను పారదర్శకంగాకొనసాగిం చాలని సంబంధితఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, ఎం పీ డీ వో విజయలక్ష్మి, ఎం ఈ వో బాలాజీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొ న్నారు.

## ఇబ్రహీంపట్నం మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించిన మండల విద్యాధికారి



ఇబ్రహీంపట్నం ఆగస్టు 17జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల వనరుల కేంద్రాల్లో నిర్వహించారు ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించినటువంటి మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన వృత్యాంతర శిక్షణలో నేర్చుకున్న ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి గురించి పూర్తిగా అనాలసిస్ చేసుకుని ఎక్కడైతే వెనుకబడి ఉన్నారు అక్కడ ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలియజేయడం జరిగింది ఉపాధ్యాయుల యొక్క ప్రాథమిక కర్తవ్యం విద్యార్థికి చదువు వచ్చేల చూడడం కావున దీనిపైన దృష్టి పెట్టగలరని సూచించారు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ కూడా ఉపాధ్యాయులది మరియు విద్యార్థులది ప్రతిరోజు నమోదు అవుతుందో లేదో సరి చూసుకోగలరని తెలిపారు ఎన్రోల్మెంట్ గ్యాప్ లేకుండా చూసుకోగలరని తెలియజేయడం జరిగింది స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్సైట్లో అడిగినటువంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొందుపరచగలరని తెలిపారు ఇట్టి సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు మరియు ఎంఆర్సీలు సిబ్బంది పాల్గొన్నారు

## నూతనంగా ఏర్పాటు చేసిన మొ దటి ప్రజావాణి కార్యక్రమం విజ యవంతం.

--ప్రజల సమస్యల పై13 దరఖా స్తులు వచ్చాయని మరికల్ ఎం. పీ.డీ.వో. పృథ్వి తెలిపారు.




నారాయణపేట జిల్లా ప్రతినిధి1 7 నారాయణపేట జిల్లా, మరికల్ మండల ఎం. పీ. డీ.వో. కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మొట్ట మొదట ఏర్పాటుచే సిన మండల ప్రజావాణి కార్యక్ర మం విజయవంతమైందని ఎంపీ డీవో పృథ్వి తెలిపారు.ఈ కార్యక్ర మానికి చుట్టు పక్కన గల వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యల పై ఇచ్చిన దరఖాస్తులు వివరాలు ఇలా,రెవిన్యూ శాఖకు సంబంధిం




చినవి10దరఖాస్తులు,ఇందిరమ్మ ఇల్లు కావాలని1,విద్యుత్తు కనెక్ష న్ కోసం1, పంచాయతీ రాజ్ 1,ఈ ప్రకారంగా మొత్తము13 దర ఖాస్తులు వచ్చినాయని వీటి గు రించి ఎం.పీ.డీ.వో. నో డల్ అధి కారి ప్రజావాణి సంబంధిత వివి ధ శాఖల వారికి ఆన్లైన్లోదరఖాస్తు లను పంపించడం జరుగుతుంది. మీరు వెంటనే వారి సమస్యలను పరిష్కరించి,ఆన్ లైన్ ద్వారా ఒ క కాపీని మాన్యువల్ గా మండ ల పరిషత్ కార్యాలయానికి సమ ర్పించవలసినదిగా సమావేశము నందు కోరినారు.ఇక మీదట ప్రతి సోమవారం విధి గా ఇట్టి ప్రజావా ణి కార్యక్రమానికి అధికారులంద రూ హాజరు రావలసిందిగా ఎం పీడీవో పృథ్వీ కోరడం జరిగినది.

## బస్టాండ్‌ను సందర్శించిన డిపో మేనేజర్



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 17శంకరపట్నం మండలం కేశవపట్నం బస్టాండ్‌ను సోమవారం హుజురాబాద్ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ఆవరణలో గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వాటిని తాత్కాలికంగా మరమ్మతులు చేయించామని తెలిపారు.ప్రయాణికుల సౌకర్యార్థం అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ అంజెల్, డీసీ రాణి, బస్టాండ్ ప్యాసింజర్ గైడ్ హనుమంతరావు, ఓఎస్జీ హరిమ్యాల్ రెడ్డి పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో ఎంపీ, ఎమ్మెల్యేల సంయుక్త పర్యటన



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 17 అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం సంయుక్తంగా విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు నాయకులు ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.



పట్వారిగూడెంలో నూతన పంచాయతీ భవన నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు పాలనా సేవలు మరింత వేగవంతంగా మరియు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు పట్వారిగూడెం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య విషయం పై ప ట్టించుకోని పశువైద్య అధికారు లు.

-రైతుకు తీవ్ర నష్టం జరిగిందని గ్రామస్తుల ఆరోపణ....



నారాయణపేట జిల్లా ప్రతినిధి1 7 నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం, యంనోనిపల్లి గ్రామా నికి చెందిన రైతు దొబ్బలి రాము లు కాడి ఎద్దు అనారోగ్యానికి గు రైందని, ఎద్దు ఆరోగ్యం విషమం గా ఉందని, రైతు పలుమార్లు ప శు వైద్య అధికారులకు సమాచా రం ఇచ్చినా, వారు స్పందించ లే దని, రైతు ఆవేదన వ్యక్తం చేశా రు. సకాలంలో పశువైద్యులు వ చ్చి చికిత్స చేసి, ఇంజెక్షన్ వేసి ఉంటే ఎద్దు ప్రాణాలు నిలిచేవని రైతు కన్నీరు మున్నీరుగా విలపి స్తున్నారు.పశువును కోల్పోవడం తో రైతు కుటుంబానికి తీవ్ర ఆర్థి క నష్టం జరిగింది.కాబట్టి రైతు ఫి ర్యాదును పట్టించుకోకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరించిన ధన్వాడ మండల పశువైద్య అధికారులపై విచారణ జరిపి, బాధ్యులపై తగి న చర్యలు తీసు కోవాలని కోరు తున్నారు. తెలంగాణ పశుసంవ ర్ధక శాఖ మంత్రివాకిటి శ్రీహరి ఈ ఘటనపై వెంటనే విచారణ జరి పించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం తో పాటు బాధిత రైతుకు ప్రభుత్వం ద్వార తగిన నష్టపరిహారం అందించాల ని మనవి చేశారు.

## కోతుల బెడద పై ప్రజావాణి లో సర్పంచ్ పిర్యాదు



కరీంనగర్ జిల్లా ఆగస్టు 17ˇంకరపట్నం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో రాజాపూర్ సర్పంచ్ కొంకటి రవి కోతుల బెడద నివారించాలని పిర్యాదు చేశాడు, గ్రామంలో కోతుల బెడద వల్ల 25 మందికి గాయాలయ్యనీ సర్పంచ్ తో పాటు పలువురు వార్డు సభ్యులు ఎంపీడీవో కు పిర్యాదు చేశారు .90%వికలాంగత్వం ఉన్న తన కుమారుడికి పెన్షన్, భర్త చనిపోయి ఎళు ్ళ గడుస్తున్న తనకు వితంతు పెన్షన్ రావడం లేదని తాడికల్ గ్రామానికి చెందిన అల్లేపుల లావణ్య అనే మహిళ అధికారులకు ఫిర్యాదు చేశారు .ప్రజావాణిలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పై పిర్యాదు చేయగ మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి సమస్యలు విన్నారు. ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా అటవీ శాఖ ఉద్యోగి ఆలస్యంగా మధ్యానం 12 గంటలకు హాజరయ్యారు ,ప్రజావాణి ఆలస్యంగా హజారైనా సదరు ఉద్యోగి పై శాఖ పరమైన చర్యలకు నివేదించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిత,తహసిల్దార్ సురేఖ, ఎంపీఓ ప్రభాకర్ , ఎస్సై శేఖర్ రెడ్డి,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు .

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధా న్యత ఇచ్చి పరిష్కరించాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి1 7) ప్రజావాణి ఫిర్యాదుల కు ప్రాధా న్యత ఇచ్చి వీలైనంత త్వరగా



వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవా రం నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమాని కి15 ఫిర్యాదులు వ చ్చాయి. జిల్లా లోని వివిధ ప్రాం తాలనుండి వచ్చిన ఫిర్యాదు దా రులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు స మర్పించారు.ఈ సందర్భంగ కలె క్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి అ ర్జీలను పెండింగ్ లో పెట్టకుండ స త్వరం పరిష్కరించాలన్నారు. శా ఖల వారీగ ఆయా అర్జీలనుఎప్ప టికప్పుడు పరిశీలించి వెంటనే ప రిష్కరించాలని కలెక్టర్ సూచిం చారు.ఈ కార్యక్రమంలోరెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి,వివిధ శాఖల జిల్లాఅధి కారులు పాల్గొన్నారు.గ

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృ ద్ధికి, బేస్ లైన్ డేటా కీలకం.

-ప్రతి గ్రామ పంచాయతీకి సంబం ధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా సేకరించి ధ్రువీకరించాలి.....

--నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక....



నారాయణపేట జిల్లా ప్రతినిధి1 7 గ్రామ పంచాయతీలు, మున్సిపా లిటీల స్థాయిలో సమగ్ర బేస్‌లైన్ డేటా సేకరణకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రి యాంక అధికారులకు సూచించా రు. భవిష్యత్‌లో మౌలిక వసతు లు,విద్య, వైద్యం,



తాగునీరు, పా రిశుద్ధ్యం,రవాణా,విద్యుత్,వ్యవ సాయం, పరిశ్రమలు తదితర రం గాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూ పొందించేందుకు ఈ డేటా కీలక ఆధారంగా ఉంటుందని ఆమె తె లిపారు. సోమవారం జిల్లా కలెక్ట రేట్ లోని ప్రజావాణి హాల్ లో జ రిగిన డీ సీ హెచ్ బీ - జనగణన - 2027సమావేశంలో జిల్లా అధికా రులకు కలెక్టర్ పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్ర స్తుతం జరుగుతున్న భారత జ నాభా లెక్కలు 2027 (16 వ జ నగణన) లో భాగంగా, మునుప టి కంటే భిన్నంగా ఈసారి సరికొ త్త డిజిటల్ పద్ధతుల్లోడీ సీ హెచ్ బీ డేటా సేకరణ ప్ర క్రియ సాగు తోందనీ,జిల్లాకు విడివిడిగా డీ సీ హెచ్ బీనివేదికనునిరంతరాయం గా ప్రచురిస్తున్నారని, ఇది క్షేత్రస్థా యి (గ్రామ, పట్టణ) ప్రణాళికలు, అభివృద్ధి పథకాల రూపకల్పన కు ప్రధాన వనరుగా ఉపయోగప డుతుందని కలెక్టర్ స్పష్టంచేశారు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ ఫంక్షనరీల కు డేటా సేకరణ విధానంపై ఇప్పటికే శిక్షణఅందిం చినట్లు తెలిపారు.ప్రతి గ్రామ పం చాయతీకి సంబంధించిన సుమా రు 400 అంశాలు,మున్సిపాలిటీ లకు సుమారు 420 అంశాల కు సంబంధించిన సమాచారాన్నిసం బంధిత శాఖల నుంచి సేకరించా ల్సి ఉంటుందని పేర్కొన్నారు.వి ద్యకు సంబంధించిన పాఠశాల లు, కళాశాలలు,వృత్తి విద్యాసం స్థలు, వాటి నిర్వహణ విధానం, దూరం తదితర వివరాలను న మోదు చేయాలని సూచించారు. అదే విధంగా వైద్య రంగంలో ప్ర భుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వై ద్య సిబ్బంది, పడకల సంఖ్య, పా రామెడికల్ సిబ్బంది,మెడికల్ షా పులు తదితర వివరాలను సేక రించాలన్నారు.తాగునీరు,పారిశుద్ధ్యం, రవాణా, పోస్టల్, మొబై ల్ నెట్‌వర్క్, విద్యుత్, బ్యాంకిం గ్, భూముల వినియోగం, సాగు నీరు, వ్యవసాయం, పశుసంవర్ధ క, పరిశ్రమలు తదితర అన్ని రం గాలకు సంబంధించిన సమాచా రాన్ని సమగ్రంగా నమోదుచేయా లని సూచించారు.ప్రతి డేటా ను క్షుణ్ణంగా పరిశీలించాలని, డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సంబంధిత అధి కారులు బాధ్యతగా వ్యవహరిం చాలని తెలిపారు. పంచాయతీ స్థాయి లో సేకరించిన సమాచా రాన్ని మండల, జిల్లా స్థాయి లో సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అ ధికారులు తప్పనిసరిగా పరి శీ లించి ధ్రువీకరించాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో సంబంధిత శాఖల ఫీల్డ్ అధికారులు, పంచా యతీ కార్యదర్శులు, ఉపాధ్యా యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, వ్యవసాయ, వైద్య, రవాణా తది తర శాఖల అధికారులు సమన్వ యం తో సమావేశాలు నిర్వహిం చి సమాచారాన్ని నిర్ధారించు కో వాలని సూచించారు.

### 15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయా లి...

డేటా సేకరణ, పరిశీలన, అవసర మైన సవరణల ప్రక్రియను 15 రో జుల్లో పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు.వచ్చేవారంలో మండల, జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామ పంచాయ తీకి సంబంధించిన డేటా సేకరణ ఎంతవరకు పూర్తయింది, సంబం ధిత అధికారులు ధ్రువీకరించారా లేదా అనే అంశాలను పరిశీలించ నున్నట్లు తెలిపారు.ప్రతిగ్రామపం చాయతీకి ప్రత్యేకతగా ఉన్న ప ర్యాటక ప్రాంతాలు, చేనేత, స్థాని క ఉత్పత్తులు, ప్రత్యేక వృత్తులు, ఇతర అభివృద్ధి అవకాశాలను డేటాలో నమోదు చేయాలని సూ చించారు. భవిష్యత్‌లో 20 నుం చి 30 సంవత్సరాల వరకు అభి వృద్ధి ప్రణాళికలకు ఈ బేస్‌లైన్ డేటా ఉపయోగ పడే అవకాశం ఉన్నందున ప్రతి అధికారి ఈ కా ర్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాలని కోరారు.అన్నిశా ఖల అధికారులు సమన్వయం తో పనిచేసి నాణ్యమైన, ఖచ్చిత మైన డేటాను అందించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీ ను, డీఆర్వో రాజేశ్వరి ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# దువ్వూరి పానశాల కవితా రామణీయకత

తెలుగు నాట ఒక తోటలో (వేనాడు రామచంద్రారెడ్డి గారిది) కూర్చుని పారశీక కవి శేఖరుడైన ఉమర్ ఖయ్యాం రచించిన రుబాయిలను తెలుగులోకి పద్యానువాదం చేసిన కవికోకిల, కృషీవలుడు దువ్వూరి రామిరెడ్డి గారు. నెల్లూరు జిల్లా గూడూరులో **1895** నవంబర్ **9**న జన్మించి పండితుల చేత "సింహపురిసిరి" అనిపించుకున్నవారు.

యవ్వనారంభములోనే ఎన్నో కావ్యాలు రాసిన దువ్వూరి రామిరెడ్డి గారు ఉమర్ ఖయ్యాం రుబాయతులను అనువదించడానికి కారణం లేకపోలేదు. **1925** సంవత్సరం రామిరెడ్డి జీవితంలో తీవ్ర విషాదాన్ని నింపింది.భార్య శేషమ్మ వియోగం, మరుసటి సంవత్సరం కూతురు కుముదమ్మ మరణం తనను కుంగదీసినప్పుడు కాళిదాసు మేఘసందేశం, ఉమర్ ఖయ్యాం రుబాయిాలే తనను పునరుజ్జీవింపజేశాయని స్వయంగా తానే చెప్పుకున్నాడంటే ఖయ్యాం తనను ఎంతగా ప్రభావితం చేశాడో అర్థం చేసుకోవచ్చు.**1924** నుంచే పారశీక కవితాధ్యయనం చేస్తున్న తనను ఈ విషాద సంఘటన ఉమర్ ఖయ్యాంకు రుబాయిాలకు






మరింత దగ్గర చేసింది. పారశీక కవితా ప్రాభవాన్ని తెలుగు వారికి అందించాలనే కాంక్షను రెట్టింపు చేసింది.

రామిరెడ్డి కేవలం ఉమర్ ఖయ్యాం రచించిన రుబాయిలను తెలుగులోకి అనువదించడానికే పారశీక భాషను నేర్చుకున్నాడంటే కవిత్వం పట్ల ఆయనకున్న నిబద్ధత ఏమిటో అర్థమవుతుంది. అనువాద విధానంలో తిక్కన, శ్రీనాథుడు అనుసరించిన స్వాతంత్ర్యాన్ని తాను అనుసరించినా అది మూలం కంటే భిన్నంగా ఉండదని చెప్పాడు. పారసీక జాతీయాలలో ప్రకటించిన భావం తెలుగులో కూడా స్ఫురించాలని అవసరమైన చోట మార్పులను, రసపోషణకు కావలసిన కూర్పులను చేశాడు.
తన వద్దగల **692** రుబాయిాలను **108** వృత్తాలు ,**17** తేటగీతులతో మొత్తం **125** పద్యాలలో తెనిగించారు.

ఉమర్ ఖయ్యాం రుబాయత్ లను అనువదించడంలో రామిరెడ్డి గారు ఒక పద్ధతిని అవలంబించారు. ఒకే విధమైన రుబాయిాలను కొన్నింటిని వేరుచేసి వాటిలో మనోహరాలైన ఒకటి రెండింటిని మాత్రమే గ్రహించాడు. మరికొన్ని వాటిలో ఒక పాదం మాత్రమే కొత్త భావాన్ని వెల్లడించి తక్కిన పాదాలు చర్వితచర్వణంగా ఉన్న సందర్భంలో రెండు మూడు రుబాయిాలను కలిపి ఒక పద్యంగా రాశాడు. అట్లా రాసినవి సుమారు ఐదారు పద్యాలు మాత్రమే ఉన్నాయి.

కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిన్ బొందరే...... అనే పోతన భాగవత పద్యాన్ని గుర్తుకుతెచ్చే పద్యమొకటి ఉమర్ ఖయ్యాం రుబాయికి రమణీయమైన పద్యానువాదమై రాజిల్లింది. పానశాలలో పురుడుపోసుకుని ప్రజల నాల్కలపై పరిఢవిల్లింది.

అంతములేని యీ భువనమంత
పురాతనపాంథశాల; వి
శ్రాంతిగృహంబు; నందు నిరుసంజలు
రంగులవాకిళుల్; ధరా
క్రాంతులు పాదుషాలు బహరామ్
జమిషీదులు వేనవేలుగ్గఁ
గొంతసుఖించి పోయిరెటకో పెరవారికిఁ
జోటొసంగుచున్.

ఈ ప్రపంచం ఒక సత్రం. అందు పూర్వ సంధ్య, అపర సంధ్య అనేవి రెండు వాకిళ్లు. వేలకొలది రాజులు ఈ సత్రంలో కొంతకాలం సుఖాలను పొంది ఇతరులకు అవకాశం ఇస్తూ ఎక్కడికో వెళ్లిపోయారని ఇందులోని భావం. ఈ భూమి మీద శాశ్వతంగా ఉండే వాళ్ళు ఎవరూ లేరు. అందువలన ఉన్న కొద్ది కాలం వివాదాలు లేకుండా స్నేహంగా జీవించాలి అన్నది ఈ పద్యం మనకు ఇచ్చే హితోపదేశం. ఎంత చక్కటి జీవిత సత్యం. హృద్యమైన ఈ పద్యంలో అస్థిరమైన మానవ జీవితం దాగి ఉంది. ఇందులోని ఉపమానం అనుపమానం. పద్యం నడక అత్యంత మనోహరం. సారాంశం వేదాంతం. ఇటువంటి పద్యం ఒక్కటి చాలు మనిషి కళ్ళు తెరిపించడానికి. అహంకారమనే మత్తును దించడానికి.

నాకు భూమిపైకి రాకపోకల విషయంలో ఏమాత్రం స్వేచ్ఛ ఉన్నా వచ్చేవాడిని కాదు. వస్తే పోయేవాడివి కాదు. కుట్రలు కుతంత్రాలు గల్గిన మనుషులుండే ఈ పాడునేల మీద నా ఉనికి ఉండడమే నాకిష్టం లేదని వాపోయిన పద్యమిది.ఖయ్యాం సమకాలీనలైన మత చాందసవాదులు ఆయనను ఎంత బాధ పెట్టి ఉంటారో ఈ పద్యం ద్వారా తెలుసుకోవచ్చు. తనను వ్యతిరేకించిన వారిని తానూ వ్యతిరేకిస్తే ఏం బాగుంటుంది. తాను కవి కదా! అందుకే నేలను నిరసించాడు. అదే విషయాన్ని రామిరెడ్డి ఎంత రమణీయంగా అనువదించాడో చూడండి.

ఇలకు రాకపోకల నాకు స్వేచ్ఛయున్న
రాకయుందును; వచ్చినఁ బోకయుందు;
వీలుపడునేని యీ పాడునేలయందు
ఉనికి పుట్టువు చావు లేకున్న మేలు.

ఉమర్ ఖయ్యాం వీథిలో సంచరిస్తున్నప్పుడు చూసిన ఒక దృశ్యం రుబాయిగా రూపాంతరం చెందిన సందర్భమిది. కుమ్మరి వాడు మట్టి ముద్దను తొక్కుతున్న దృశ్యాన్ని చూసి మట్టితో సున్నితంగా మందలించిన సన్నివేశాన్ని ఎంత సరళ సుందరంగా, పరమ రమణీయంగా రామిరెడ్డి అనువదించాడో మీరే చూడండి.

నిన్నటిరోజు కుమ్మరిని స్థగన్నఁగొంటి
బజారువీథిలో
మన్నొక ముద్దఁజేసి మడమం జెడఁద్రొక్కుచు
నుండ, వానితోఁ
దిన్నగ మందలించె నది దీనత "మెల్లగ
నల్ల' ద్రొక్కు మో
యన్న, యెఱుంగవే నను? నొకప్పుడు నీవలె
నందగ్నఁడనే!"

నిరాకారుడైన భగవంతునివలె నిరాకారమైన మట్టి కూడా అందమైనదనే భావనను స్ఫురింపజేసిన పద్యరాజమిది. ఆలోచించి చూస్తే నిజమే అనిపిస్తుంది. అంతే కదా! మరి. భగవంతుని సృష్టిలో ప్రతిదీ అందమైనదే. కాకపోతే అది చూసే కళ్ళను బట్టి ఉంటుందంతే.

మరణం అంటే నాకు కించిత్తు కూడా భయం లేదు. నా భయం అంతా ప్రాణాలను మోయడంలోనే ఉంది అంటాడు. ఎందుకంటే ఆ ప్రాణాన్ని దేవుని దగ్గర వడ్డీకి బేరమాడి తెచ్చుకున్నాను. ఒకవేళ హఠాత్తుగా ఆ అప్పు తీర్చమని నా తలుపు తడితే అప్పటికప్పుడు బంగారు మాడల సంచులు ఆయన ముందు కుమ్మరిస్తానంటాడు ఉమర్ ఖయ్యాం . అప్పుడు ఆ భగవంతుడు అయినా ప్రాణాన్ని తీసుకుపోవడానికి ఆలోచించవలసిందే అనే మూలంలోని భావాన్ని రామిరెడ్డి ఎంత ముగ్ధమనోహరంగా అనువాదం చేశాడో



చూడండి.

మరణభయంబు నాకు నణుమాత్రములేదు;
మదీయ జీవ సం
భరణభయంబె' మిక్కుటము; ప్రాణము
దైవము నొద్ద వడ్డి బే
హరమున" కప్పుగొంటి; ఋణమంతయు
నిమ్మని తల్పు దట్టినన్
సరసర హేమనిష్కముల సంచులు ముందఱ
విప్పిపోసేదన్

ఇలా రసవంతమైన ఉమర్ ఖయ్యాం రుబాయత్ లను సరళ సుందరంగా, సద్రసబంధురంగా, భావస్ఫోరకంగా అనువదించిన దువ్వూరి రామిరెడ్డి పానశాల ఒకవిధంగా పారసీక కవితా రసామృత పాన మహత్తేమిటో తెలుగు వారికి రుచి చూపించినట్లయింది. అది తెలుగువారి హృదయం మీద చెరగని ముద్ర వేసింది.

**వ్యాసకర్త:**
**కె.మల్లేశం**
**తెలుగు అధ్యాపకులు**
**9160396596**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\